**మెట్రోకు కేంద్రం నిధులు ఇచ్చింది**

నగదు ఇవ్వకుంటే మేము రాజీనామాకు సిద్ధం
హామీలు అమలు చేయని మీరు రాజీనామా చేస్తారా?
నేను బీఆర్ఎస్ కార్యకర్తను కాదు.. బీజేపీ కార్యకర్తని
నను తరిమికొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద ఇంకా పుట్టలేదు
సిఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి మరోసారి ఆగ్రహం


రేవంత్ రెడ్డిపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని అంబర్ పేటలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలుకు

మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


**తిరుగుబాటు వర్గానికి గుర్తింపు ఇవ్వవద్దు**

లోక్‌సభ స్పీకర్‌కు టీఎంసీ పార్టీ లేఖ

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్లమెంటరీ పార్టీ నేత అభిషేక్ బెనర్జీ ఆదివారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. తమ పార్టీ రెబల్ ఎంపీల గ్రూప్‌నకు ఎలాంటి గుర్తింపు, హోదా, సదుపాయాలు కల్పించవద్దని కోరారు. తిరుగుబాటు ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌తో సమావేశం కావడానికి ముందే ఆయన ఈ లేఖ రాయడం గమనార్హం. బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 15 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 99 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అమావస్య - 08:26:34 వరకు, పాడ్యమి - 28:33:53 వరకు నక్షత్రంమృగశిర - 19:09:46 వరకు కరణంనాగవ - 08:26:34 వరకు, కింస్తుఘ్న - 18:29:08 వరకు పక్షంకృష్ణ యోగంశూల - 08:55:36 వరకు, గణ్డ - 28:39:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# యుద్ధం విరమణ

## అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం



**19న శాంతి ఒప్పందంపై సంతకాలు**

- స్విట్జర్లాండ్‌లో ఒప్పందంపై సంతకాలు
- హర్మూజ్ జలసంధిపై ఆంక్షల ఎత్తివేత
- మళ్లీ యథావిధిగా ఇంధన సరఫరా చాన్స్
- ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

"ఇరాన్‌తో శాంతి ఒప్పందం ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా పూర్తయింది. ఈ ప్రయాణంలో భాగస్వాములైన అందరికీ నా హృదయపూర్వక అభినందనలు! వ్యూహాత్మక ప్రాంతమైన హర్మూజ్‌ను ఇకపై ఎలాంటి టోల్ లేదా రుసుము లేకుండా అంతర్జాతీయ రవాణా కోసం ఉచితంగా తెరవడానికి అనుమతించాను. అలాగే, అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనాన్ని తక్షణమే ఎత్తివేస్తున్నా. ప్రపంచ దేశాలు ఇక తమ నౌకల ఇంజన్లను స్టార్ట్ చేయండి. అంతర్జాతీయ మార్కెట్‌లోకి చమురు ప్రవాహాన్ని యథావిధిగా కొనసాగించండి"

-డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

అమెరికా, ఇరాన్ మధ్య ఎట్టకేలకు శాంతి ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం (జూన్ 14) ఈ విషయాన్ని ప్రకటించారు. దీంతో పాటు హర్మూజ్ జలసంధి ఎలాంటి ఆంక్షలు లేకుండా తెరుచుకుంటుందని పేర్కొన్నారు. హర్మూజ్‌లో అమెరికా నేవీ దిగ్బంధాన్ని తక్షణమే తొలగించనున్నట్లు తెలిపారు. ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ట్రూత్ సోషల్' లో ఇలా పోస్ట్ చేశారు. 'ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. ఈ ఒప్పందంలో భాగస్వాములైన అన్ని పక్షాలకు అభినందనలు' తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న అంశాలివే.. 'ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరింది. ఇందులో పాల్గొన్న అందరికీ అభినందనలు. హర్మూజ్ జలసంధిని ఎటువంటి ట్యాక్స్ లేకుండా పూర్తిగా తెరవడానికి అనుమతి ఇస్తున్నాను. అలాగే అమెరికా నేవీ దిగ్బంధాన్ని తక్షణమే తొలగించడానికి అనుమతి ఇస్తున్నాను.

మిగతా 2లో..

### ప్రపంచం కోసం భారత్ సరికొత్త
# ఆవిష్కరణలు

ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను అందిస్తుంది
సాంకేతిక రంగంలో ప్రగతిపథంలో భారత్
'భారత్ ఇన్నోవేట్స్' సదస్సులో ప్రధాని మోదీ
ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో భేటీ



భారత్ కేవలం తన సుస్థిర భవిష్యత్తు కోసమే కాకుండా ప్రపంచం కోసం సరికొత్త ఆవిష్కరణలు చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇతరులు కనుగొన్న పరిష్కారాలను వాడుకునే దేశంగా మాత్రమే భారత్ మిగిలిపోలేదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను అందించే స్థాయికి ఎదిగిందని స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక 'భారత్ ఇన్నోవేట్స్' సదస్సులో ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో కలిసి మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఉన్న బంధాన్ని, సాంకేతిక రంగంలో భారత్ సాధిస్తున్న ప్రగతిని ప్రధాని మోదీ కొనియాడారు. ఆవిష్కరణ అనేది భారతదేశ డీఎన్ఏలోనే ఉంది.

మిగతా 2లో..

### నేటి నుంచి జీ7 శిఖరాగ్ర సదస్సు

**ఫ్రాన్స్ వేదికగా సదస్సు ఆరంభం**
**పాల్గొననున్న భారత ప్రధాని మోదీ**

52వ జీ7 శిఖరాగ్ర సదస్సు నేటి నుంచి 17 వరకు ఫ్రాన్స్‌లోని ఎవియాన్-లెస్-బైన్స్ నగరంలో ఆరంభం కానుంది. మూడు రోజుల పాటు

మిగతా 2లో..

### చీలిక దిశగా శివసేన!?

శివసేన ఉద్ధవ్ వర్గం చీలిక వచ్చిందంటూ ప్రచారం సాగుతోంది. ఆపరేషన్ టైగర్ దెబ్బకు శివసేన (యూబీటీ)లో చీలిక వచ్చిందని, ఆ పార్టీకి చెందిన 9 మంది ఎంపీలు ఏకనాథ్ శిందే నేతృత్వంలోని

మిగతా 2లో..

### ఎటువంటి ముందస్తు చర్యలు
# తీసుకోలేదు

## హెచ్చరించినా పట్టించుకోరా?

**వర్షాలపై ఇటీవలే సమీక్ష నిర్వహించాం**

- అధికారులు సమన్వయంతో పని చేయలేదు
- ఉన్నతాధికారులందరూ రోడ్లపై ఉండాల్సిందే
- ట్రాఫిక్ జామ్ ఏర్పడితే కఠిన చర్యలు తప్పవు
- విద్యుత్ సమస్యలు ఉత్పన్నమైతే సహించను
- అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం



వర్షాలపై ఇటీవలే సమీక్ష నిర్వహించి హెచ్చరించినా అధికారులు ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో వర్షం కురిసిన సమయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు రోడ్లపై ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అవసరమైతే తానే రోడ్లపైకి స్వయంగా వస్తానన్న సీఎం రేవంత్, వర్షంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల దగ్గర పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్ మాన్యువల్ ప్రకారం జరగాలని, ప్రాజెక్ట్‌ల సీఈలు, ఎస్ఈలు స్థానికంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు ప్రాజెక్టులు వదిలి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల కురిసిన వర్షానికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ అస్తవ్యస్థానికి దారి తీయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైతే తట్టుకునేందుకు సిద్ధంగా ఉండాలని ముందస్తుగానే సమీక్ష నిర్వహించి హెచ్చరించినా, శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించిందని మండిపడ్డారు. వర్షం కురిసిన రోజు ఎవరెవరు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించారు? ఎవరెవరు కార్యాలయాలకి పరిమితమయ్యారో విచారణ చేసి నివేదిక సమర్పించాలని డీజీపీ సీవీ ఆనంద్, సీఎస్ రామకృష్ణారావులను సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై మంత్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో

మిగతా 2లో..

### జూన్ 18 నుంచి 20 వరకు భారీ వర్షాలు

రెండు రోజులు బలమైన ఈదురుగాలులు

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం మారుతోంది. మూడు రోజుల తరువాత రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీల మధ్య రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు.

మిగతా 2లో..

## నేటి నుంచే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్

జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం
తొలి విడతలో 1,269 పాఠశాలల్లో అమలు
33 కళాశాలల్లోనూ అమలుకు ప్రణాళిక

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకానికి నేటినుండి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తొలి విడత మొత్తం 1,302 విద్యా సంస్థల్లో ప్రారంభించనున్నారు. అందులో 1,269 స్కూల్స్, 33 కాలేజీలు ఉన్నాయి. వాటిల్లోని మొత్తం 1,44,610 మంది స్టూడెంట్స్‌కు వారంలో ఆదివారం మినహా మిగిలిన 6 రోజులు ఉదయం పూట అల్పాహారం అందిస్తారు. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా విడతల వారీగా నూతన విద్యా

మిగతా 12లో..



### నేటి నుంచి స్కూళ్లు ఆరంభం

వేసవి సెలవులు ముగియడంతో నేటి నుంచి విద్యార్థులు స్కూల్ బాట పట్టనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు బడులతోపాటు జూనియర్ కాలేజీల్లో 2026-27 కొత్త

మిగతా 2లో..


మనీ మ్యూల్ అంటే మరొకరి తరఫున చట్టవిరుద్ధంగా డబ్బుని ట్రాన్స్‌ఫర్ చేసే లేదా తరలించే వ్యక్తి.

మనీమ్యూల్ అవకండి!



మీ బ్యాంక్ అకౌంట్ = మీ డబ్బు

- డబ్బుని ట్రాన్స్‌ఫర్ చేసేందుకు మీ బ్యాంక్ అకౌంటుని వాడే హక్కు వేరే ఎవ్వరికీ ఇవ్వకండి.
- మీ బ్యాంక్ అకౌంటు ద్వారా ఇతరులని డబ్బు పొందేందుకు లేదా ఫార్వర్డ్ చేసేందుకు అనుమతిస్తే, మీరు జైలుపాలు కావచ్చు.
- వేరే ఎవరితోను మీ బ్యాంకు వివరాలు, ఓటిపిలు లేదా పాస్‌వర్డ్‌లను ఎప్పుడూ పంచుకోకండి.

మీ అకౌంటుని సంరక్షించుకోండి. మిమ్మల్ని సంరక్షించుకోండి.

సులభంగా వచ్చే డబ్బు కోసం తీసుకునే రిస్క్ ఎప్పుడూ లాభదాయకం కాదు.

మరిన్ని వివరాల కోసం సందర్శించండి: https://rbikehtahai.rbi.org.in
మీ అభిప్రాయం కోసం ఇక్కడ రాయండి: rbikehtahai@rbi.org.in
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చెయ్యండి
అధికారిక వాట్సాప్ నంబరు 99990 41935 / 99309 91935



జనహితానికై జారీ చేయునది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# సంపాదకీయం

## మమత భవిష్యత్ ప్రశ్నార్థకమే!!

మామూలు వావాయి చెప్పులు...ముతక చీర..చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో ..పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిని మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలు లేరు. అయినా మేనల్లుడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి..అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయులు యధేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలసదారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అనరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీలు, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యులు భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికికే సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాళ్బేరానికి వచ్చారు. అందుకే మమతాబెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంతగా దెబ్బతిన్న దాఖాలు ఏ రాష్ట్రం లోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాళీపాద సొరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ కూడా తిరుగుబాటుదారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు.టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. దీంతో కాంగ్రెస్‌కు కూడా చిక్కులు తప్పేలా లేవు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెసతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు.అయితే ఆమె పార్టీని కూడా సరిగా నడపలేరని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఎన్నో అక్రమాలు చేఇవుంటే తప్ప ఇప్పుడు బిజెపికి భయపడాల్సిన అవసరం లేదు. కానీ అరాచక పాలన సాగించిన పాపానికి ఆమెకు భవిష్యత్ ఉంటుందా అన్నది అనుమానమే.

## చీలిక దిశగా శివసేన!?

మొదటిపేజీ తరువాయి..

శివసేనలో చేరనున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే దీనిపై ఆ పార్టీ నేత, ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. శివసేన (యూబీటీ) పార్లమెంట్ సభ్యులంతా కలిసి కట్టుకట్టుగానే ఉన్నారని అన్నారు. తమ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో ఈ ఎంపీలంతా పాల్గొన్నారని పేర్కొన్నారు. కనుక మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏకనాథ్ శిందే నేతృత్వంలోని శివసేన చేరనున్నారనే వార్తలను నమ్మవద్దని కోరారు. ప్రస్తుతం మహారాష్ట్రలో 'ఆపరేషన్ టైగర్' పేరుతో రాజకీయ రచ్చ జరుగుతోంది. 9 మంది శివసేన (యూబీటీ) ఎంపీలలో ఏడుగురు శిందే సేనతో టచ్‌లో ఉన్నారని, వారు త్వరలో ఎన్‌డీఏలో చేరే అవకాశం ఉందంటూ వార్తలు వచ్చాయి. బంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో కూడా ఇలాంటి అంతర్గత సంక్షోభం నెలకొని ఉంది. ఇప్పటికే టీఎంసీకి చెందిన 20 మంది ఎంపీలు పార్టీ అధినేత్రి మమతా బెనర్జీపై తిరుగుబాటు చేశారని, లోక్‌సభలో తమను తాము ప్రత్యేక గ్రూపుగా ఏర్పడడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో 'ఆపరేషన్ టైగర్'పై సర్వత్రా ఉత్కంఠ చెలరేగింది. అయితే శివసేన (యూబీటీ) నేతలు మాత్రం తమ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయన్న వార్తలను ఖండిస్తున్నారు. ఆ పార్టీకి చెందిన ఎంపీ అనిల్ దేశాయ్ మాట్లాడుతూ, "మా ఎంపీలు, ఎమ్మెల్యేలు రెగ్యులర్‌గా సమావేశం అవుతుంటారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సందర్భం అక్కరలేదు. ఇందులో వింతేమీ లేదు. మా 9 మంది ఎంపీలు అంతా కలిసికట్టుగా ఉన్నారు. మీడియాలో వస్తున్నవన్నీ అనవసర ఊహాగానాలే" అని అన్నారు. శివసేన (యూబీటీ)కి చెందిన మరో నేత అరవింద్ సావంత్ మాట్లాడుతూ, కొందరు ఎంపీలు ఆన్‌లైన్‌లో హాజరవ్వడానికి గల కారణాలు చెప్పారు. "ఒక సభ్యుని బిడ్డ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారు. మరొక ఎంపీ భార్యకు ఒంట్లో బాగాలేదు. ఇంకొకరి కుమార్తె వివాహం జరుగుతోంది.

# యుద్ధం విరమణ

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచంలోని అన్ని ఓడలు తమ ఇంజన్లను స్టార్ట్ చేయండి. చమురు సరఫరాను తిరిగి ప్రారంభించండి' అని ట్రంప్ రాసుకొచ్చారు. ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వం వహించిన పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, శాంతి ఒప్పందం ఖరారైన సమాచారాన్ని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

ఈ శాంతి ఒప్పందంలో లెబనాన్ కూడా భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు. 'సుదీర్ఘ చర్చల తర్వాత అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినందుకు ఛాలా సంతోషంగా ఉంది. లెబనాన్‌తో సహా అన్ని రంగాలలో సైనిక చర్యలను ముగించాలని ఇరు పక్షాలు అంగీకరించాయని' షరీఫ్ పేర్కొన్నారు. ఈ ఒప్పందంపై జూన్ 19న స్విట్జర్లాండ్‌లో ఇరాన్, అమెరికా ప్రతినిధులు సంతకాలు చేయనున్నారని తెలుస్తోంది. ట్రంప్, పాక్ ప్రధాని షరీఫ్ చేసిన శాంతి ఒప్పందం ప్రకటనపై ఇరాన్ స్పందించాల్సి ఉంది. తాము హడావుడిగా సంతకాలు చేయడం లేదని, తమకు ప్రయోజనం ఉంటేనే ఒప్పందంపై సంతకాలు చేస్తామని ఇదివరకే ఇరాన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. నిజంగానే ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరిందా అనే అనుమానాలు ఉన్నాయి. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ కూడా ఈ ఒప్పందాన్ని ధృవీకరిస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరు దేశాల మధ్య తీవ్రమైన, సుదీర్ఘమైన చర్చల తర్వాతే ఈ శాంతి ఒప్పందం సాధ్యపడిందని ఆయన వెల్లడించారు.

ఈ ఒప్పందంలో భాగంగా అమెరికా, ఇరాన్ దేశాలు లెబనాన్‌తో సహా అన్ని ఫ్రంట్‌లలో తక్షణమే, శాశ్వతంగా సైనిక కార్యకలాపాలను, దాడులను నిలిపివేయడానికి అంగీకరించాయని ఆయన పేర్కొన్నారు."తీవ్రమైన చర్చల ఫలితంగా, అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని ప్రకటించడానికి మేము ఎంతో సంతోషిస్తున్నాము. ఈ సుదీర్ఘ ఘర్షణకు దౌత్యపరమైన, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడంలో అద్భుతమైన నిబద్ధతను ప్రదర్శించిన అమెరికా, ఇరాన్ నాయకత్వాలకు ధన్యవాదాలు. అలాగే ఈ క్లిష్టమైన మధ్యవర్తిత్వంలో మాకు సహకరించిన ఖతార్,సౌదీ అరేబియా, తుర్కియే దేశాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు." అని షెహబాజ్ షరీఫ్ తెలిపారు.అటు ఇరాన్ కూడా అమెరికాతో శాంతి ఒప్పందం కుదిరిన విషయాన్ని ధ్రువీకరించింది. ఇరాన్ లీగల్ అండ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే తుది ఒప్పందానికి ముందు అమెరికా ఇచ్చిన హామీల అమలును పరిశీలించిన తర్వాతే 60 రోజుల చర్చల ప్రక్రియలోకి ప్రవేశిస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం అధికారికంగా అవగాహన ఒప్పందం (మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్)పై సంతకాలు జరగనున్నాయి. అనంతరం ఒప్పందానికి సంబంధించిన పూర్తి పాఠ్యాన్ని బహిరంగపరుస్తామని ఘరీబాబాది తెలిపారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నూతన ఒప్పందం పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతిని, ప్రాంతీయ భద్రతను నెలకొల్పేందుకు దోహదపడుతుంది. ఈ ఒప్పందంలో ప్రధానంగా ఇరాన్ అణు కార్యక్రమంపై కఠినమైన ఆంక్షలు విధించారు. ఈ ఒప్పందం ఇరాన్ భవిష్యత్తులో ఎలాంటి అణ్వాయుధాలను తయారు చేయకుండా ఈ ఒప్పందం పూర్తిగా అడ్డుకుంటుంది. ఇరాన్ అణు పరిశోధనా కేంద్రాలు, ప్లాంట్లపై అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిఘా బలోపేతం కానుంది. ఇరాన్ వద్ద ఉన్న ప్రమాదకరమైన అణు పదార్థాల తొలగింపు, ప్లాంట్ల నిరంతర తనిఖీలపై కఠినమైన నిబంధనలు అమల్లో ఉంటాయి.

## ప్రపంచం కోసం భారత్ సరికొత్త
# ఆవిష్కరణలు

మొదటిపేజీ తరువాయి..

వేల సంవత్సరాలుగా భారత్ తన జ్ఞానం, నూతన ఆవిష్కరణల ద్వారా ప్రపంచానికి సరికొత్త దిశను చూపిస్తూ వస్తోంది. గణితం నుంచి ఖగోళ శాస్త్రం వరకు, వైద్యం నుంచి యోగా వరకు భారత్ అందించిన సహకారం, సమస్త మానవాళి ప్రగతికి మూలాధారంగా నిలిచింది. నేడు మనం అదే వారసత్వానికి



సరికొత్త వేగాన్ని, సరికొత్త దిశను అందించాం. మీ( భారత యువత) సామర్థ్యాన్ని చూస్తూ నేను ఒకటే చెప్పగలను. భారత్ భారీ స్థాయిలో, అత్యంత వేగంతో ఆవిష్కరిస్తుంది. భారత్ సుస్థిర భవిష్యత్తు, సమస్త ప్రపంచం కోసం ఆవిష్కరిస్తుందని అన్నారు. భారత్‌కు చెందిన యువ ఆవిష్కర్తలు కేవలం స్థానిక సమస్యలకే కాకుండా, సమస్త మానవాళికి ప్రయోజనం చేకూర్చే సరికొత్త సాంకేతిక పరిష్కారాలను కనుగొంటున్నారని మోదీ ప్రశంసించారు. అలాగే, భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాల గురించి మోదీ ప్రస్తావించారు. ఇరుదేశాల మధ్య ఉన్నది సాధారణ బంధం కాదని, అదొక ప్రత్యేక భాగస్వామ్యమని పేర్కొన్నారు. ఈ బంధానికి అనుసంధానం, దృఢ సంకల్పం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దృక్పథం ఐదు ముఖ్యమైన స్తంభాలని వివరించారు. భారత్ ఆవిష్కరణలకు నిలయమని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అభివర్ణించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), వాతావరణ మార్పుల వంటి కీలక రంగాల్లో రెండు దేశాల మధ్య భాగస్వామ్యం ఉందని ఆయన పేర్కొన్నారు. తాము మేక్-ఇన్-ఇండియా కార్యక్రమాన్ని గౌరవిస్తున్నామని, వివిధ రంగాల్లో ఫ్రాన్స్ ఇందులో భాగస్వామిగా ఉందని మెక్రాన్ తెలిపారు. పౌర అణు శక్తి రంగంలో, ముఖ్యంగా 'స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల' విషయంలో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక, 'భారత్ ఇన్నోవేట్స్ 2026' అనేది భారత ప్రభుత్వం చేపట్టిన ఒక కీలక కార్యక్రమం. ప్రపంచ వేదికపై దేశంలోని డీప్-టెక్ స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థల వృద్ధిని వేగవంతం చేయడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమం భారత్, ఫ్రాన్స్‌తో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రముఖ ఆవిష్కరణల స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు పాల్గొన్నాయి. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో ఉన్న మోదీ, అక్కడ మెక్రాన్‌తో చర్చలు జరపడంతో పాటు +-7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు.

## నేటి నుంచి జీ7 శిఖరాగ్ర సదస్సు

మొదటిపేజీ తరువాయి..

జరగనున్న ఈ సదస్సులో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, కెనడా, జపాన్ దేశాల అధినేతలు గ్లోబల్ ట్రేడ్, ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ భద్రతపై కీలక చర్చలు జరపనున్నారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశానికి భారతదేశంతో పాటు బ్రెజిల్, ఈజిప్ట్, సౌత్




కొరియా వంటి పలు అభివృద్ధి చెందుతున్న దేశాలను ఫ్రాన్స్ ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న తాజా భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గవర్నెన్స్ వంటి అంశాలు ఈసారి సదస్సులో ప్రధాన ఎజెండాగా మారనున్నాయి.

## ఎటువంటి ముందస్తు చర్యలు
# తీసుకోలేదు



మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ నెల 9న వర్షం కురిసినప్పుడు అనేక చోట్ల ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిపడ్డారని, పోలీస్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయలేదని సీఎం పేర్కొన్నారు. వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరికలు జారీ చేసినా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఊహించే ఈ నెల 1న నిర్వహించిన సమావేశంలో అప్రమత్తం చేశానని, అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆరోజు సీనియర్ అధికారులు సహా ఎవరెవరు రోడ్లపైకి వచ్చి సహాయక చర్యల్లో పాల్గొన్నారు? ఎవరెవరు రాలేదన్న దానిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సూచించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి తలెత్తితే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీని ఆదేశించారు. అలాంటి సమయాల్లో ప్రభుత్వ శాఖలన్నీ కలిసి పని చేయాలని మున్సిపల్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలితో పాటు పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని, అవసరమైతే తానూ క్షేత్రస్థాయికి వస్తానని స్పష్టం చేశారు. వర్షం కురిసినప్పుడు నీరు నిలిచే ప్రాంతాలు, ట్రాఫిక్ స్తంభించే ప్రాంతాల డేటా ఆధారంగా పని చేయాలని విద్యుత్ శాఖ పూర్తిగా సన్నద్ధం కావాలని నిర్దేశించారు. ఇకపై వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటామని, మానవ తప్పిదాలతో సమస్యలు ఉత్పన్నమైతే సహించనని హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలో తక్షణమే ఖాళీలు భర్తీ చేయాలని సీఎం ఆదేశించారు. చెట్లు కూలడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంపైనా ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి సమయాల్లో విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలని, అవసరమైతే మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వర్షాకాలం దృష్ట్యా ప్రాజెక్టుల దగ్గర పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్వహణను సంబంధిత ఇంజినీర్లు కచ్చితంగా మాన్యువల్‌గా అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు ప్రాజెక్టులు వదిలేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణ, గేట్ల మరమ్మతులకు తక్షణమే నిధులు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.

## జూన్ 18 నుంచి 20 వరకు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

సోమవారం నుంచి మూడు, నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసేందుకు అనుకూల వాతావరణం ఉందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు కాస్త నెమ్మదిగా కదులుతున్నాయి. ఇవి రాబోయే నాలుగైదు రోజుల్లో మరింత బలపడి, రాష్ట్రమంతటా పూర్తిగా విస్తరించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రుతుపవనాల విస్తరణతో రాష్ట్రంలో వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు పూర్తిగా ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాల కదలికలతో సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈదురుగాలులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు పడే సమయాల్లో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద నిల్చోవద్దని అధికారులు హెచ్చరించారు.

## సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో దొంగల బీభత్సం

బాపట్ల పరిసర ప్రాంతాల్లో రైళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చెలరేగిపోతున్నారు. ఈ మధ్య కాలంలో ఈ ప్రాంతాల్లో రైళ్లలో వరుస దొంగతనాలు ప్రయాణికులను వణికిస్తున్నాయి. తాజాగా తమిళనాడులోని చెంగల్‌పట్టు నుంచి కాకినాడ పోర్ట్‌కు వెళుతున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం అర్ధరాత్రి దాటాక (సుమారు 1.15 గంటల సమయంలో) దొంగలు బీభత్సం సృష్టించారు. బాపట్ల శివారులోని నల్లమడ వాగు రైల్వే వంతెన సమీపంలో రైలు ప్రయాణిస్తుండగా, ఎస్-3, ఎస్-6 బోగీల్లో నిద్రిస్తున్న ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దుండగులు ఏడు సవర్ల బంగారు ఆభరణాలను లాక్కున్నారు. బాధితులు, ఇతర ప్రయాణికులు అప్రమత్తమై చైన్ లాగడంతో రైలు అక్కడికక్కడే నిలిచిపోయింది. ఈ క్రమంలో రైలులోనే ఎస్కార్ట్ విధుల్లో ఉన్న రైల్వే పోలీసులు తక్షణమే స్పందించి, పారిపోతున్న దుండగులపై 9 రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మొత్తం ఆరుగురు దుండగులు పాల్గొన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

## మెట్రోకు కేంద్రం నిధులు ఇచ్చింది

మొదటిపేజీ తరువాయి..

కేంద్రం నిధులు ఇచ్చిందన్నారు. మెట్రోకు నగదు ఇవ్వకుంటే తాము రాజీనామా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని మీరు రాజీనామా చేస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తనను తరిమికొడతామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని గుర్తు చేశారు. అయితే తాను బీఆర్ఎస్ కార్యకర్తను కాదని.. బీజేపీ కార్యకర్తనని తెలిపారు. తనను తరిమికొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద ఇంకా పుట్టలేదని ఈ



సందర్భంగా కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డలను కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఎవరు రాజీనామా చేస్తారో చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలను ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆట మొదలు పెట్టారని.. 2028లో ఈ ఆటను బీజేపీ ముగిస్తుందన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు.

## తిరుగుబాటు వర్గానికి గుర్తింపు ఇవ్వవద్దు

మొదటిపేజీ తరువాయి..

పార్టీలో అంతర్గత పోరు మొదలైంది. మమతా బెనర్జీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ 22 మంది రెబల్ ఎంపీలు ఒక గ్రూప్ లేదా వర్గంగా ఏర్పడ్డారు. తమను లోక్ సభలో ప్రత్యేక పార్లమెంటరీ బ్లాక్‌గా గుర్తించాలని కోరుతున్నారు. ఇందుకోసం వారు సోమవారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కలవనున్నారు. ఈ నేపథ్యంలోనే టీఎంసీ పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. ఆ లేఖలో ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ (ఏఐటీసీ)ని లోక్‌సభలో ఒకే రాజకీయ పార్టీగా పరిగణించాలని కోరారు. తమ పార్టీ అధికారికంగా నియమించిన నేత, విప్ మాటకే ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అసమ్మతి ఎంపీల నుంచి ఏవైనా విజ్ఞప్తులు వస్తే, వాటిపై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు, టీఎంసీ అధికారిక వర్గానికి తమ వాదన వినిపించే అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. జూన్ 10న రాసిన ఈ లేఖను టీఎంసీ ఎంపీలు సాగరికా ఘోష్, కీర్తి ఆజాద్‌లు ఆదివారం స్పీకర్ ఓం బిర్లాకు అందజేశారు. ఈ సందర్భంగా సాగరికా ఘోష్ మాట్లాడుతూ, "టీఎంసీ ఒక విడదీయరాని పార్టీ. కనుక లోక్‌సభలో రెబల్స్ ప్రత్యేక వర్గాన్ని లేదా బ్లాక్‌ను ఏర్పాటు చేయలేరు. అది రాజ్యాంగ విరుద్ధం" అని అన్నారు. ఏదైనా విలీన ప్రతిపాదన చెల్లుబాటు కావాలంటే, రాజకీయ పార్టీ విలీనంతో పాటు, ఎంపీల్లో 2/3 వంతు సభ్యుల మద్దతు అవసరం అని అభిషేక్ బెనర్జీ చెప్పారు. చట్టం ప్రకారం, ఇందులో ఏదో ఒక షరతు మాత్రమే నెరవేరితే సరిపోదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం) నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునే హక్కు టీఎంసీకి ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే రెబల్ ఎంపీలు మాత్రం తమకు పూర్తి మెజారిటీ ఉందని వాదిస్తోంది. రెబల్ ఎంపీ కాకోలి ఘోష్ దస్తీదార్ దిల్లీకి బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "సోమవారం మేము లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తున్నాం. పార్లమెంట్‌లో మమ్మల్ని ప్రత్యేక బ్లాక్‌గా గుర్తించాలని కోరుతాం. త్వరలోనే మరో ఇద్దరు ఎంపీలు మా వర్గంలో చేరనున్నారు. దీంతో లోక్‌సభలో తమ బలం 22కు పెరుగుతుంది" అని చెప్పారు.

## నేటి నుంచి స్కూళ్లు ఆరంభం

మొదటిపేజీ తరువాయి..

విద్యా సంవత్సరం ప్రారంభంకానుంది. నిజానికి ఈ నెల 12వ తేదీనే తెరుచుకోవాల్సి ఉన్నా.. చాలా జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో 15వ తేదీ నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. కొత్త విద్యా సంవత్సరంలో అమలు చేయనున్న పథకాలకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే సమీక్షించి, అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు అధికారులు చర్యలు చేపట్టారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల్లోని విద్యార్థులకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థుల తరహాలో మన్నికైన యూనిఫారాలను అందించేందుకు సర్కారు ఏర్పాట్లు చేసింది. నాణ్యమైన వస్త్రం అయితేనే యూనిఫారాలు ఎక్కువరోజులు మన్నికగా ఉంటాయని, వస్త్రం సేకరణ నుంచి కుట్టు పని వరకు ప్రతి దశలోనూ నాణ్యతకు పెద్దపీట వేయాలన్న సీఎం ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. అంతేకాదు తొలిసారిగా బ్రాండెడ్ బూట్లు, సాక్సులు, టై, బెల్టులను కూడా అందజేయనున్నారు. విద్యార్థులకు యూనిఫాం, ఇతర సామగ్రి అందజ్జసందుకు ప్రభుత్వం రూ.688 కోట్లు కేటాయించింది. మొత్తం 27 లక్షల మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫారాల కోసం 2.97 కోట్ల మీటర్ల వస్త్రాన్ని ప్రభుత్వం సేకరించింది. ఇందులో మఫత్‌లాల్ కంపెనీ 2.41 కోట్ల మీటర్లు, తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంస్థ 55.32 లక్షల మీటర్ల వస్త్రం సరఫరా చేస్తున్నాయి. కుట్టుపని బాధ్యతలను స్థానిక స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది.

## ఈనెల 20న జరిగే లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

సీఐ కటకం సత్యనారాయణ వెల్లడి



**ఖానాపూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి) :** రాజీమార్గమే రాజ మార్గం ఈనెల జూన్ 20న జరిగే లోక్ అదాలత్ లని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కటకం సత్యనారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాను సారం ఖానాపూర్ సర్కిల్లోని ఖానాపూర్ కడెం, పెంబి, దస్తురాబాద్, పోలీస్ స్టేషన్ల పరిధిలో గల చిన్న చిన్న వివాదాలతో పాటు ఇతర కేసులు పెండింగ్లో ఉన్నవి పరిష్కరించుకోవడానికి ఈనెల 20న జరిగేలోక్ అదాలత్ కోర్ట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల కేసులను ఆయా సబ్ ఇన్స్పెక్టర్లు అపరిశుతంగా పెండింగ్లో ఉన్న జాబితా తయారు చేసుకొని గతంలో పరస్పర కేసులు వేసుకుని నిర్లక్ష్యంతో కసితో పెండింగ్లోకేసులు ఉన్న వారిని కలిసి రాజీమార్గాన్ని ఏర్పాటు చేసి కేసు పరిష్కరించుకోవడానికి వారదులు కావాలన్నారు దీనికి తోడు పెండింగ్ ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కూడా పరిష్కరించుకొవచ్చని కక్షిదారులు కలిసి రాజ మార్గాన్ని ఏర్పాటు చేసుకొని ఆయా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించినట్లయితే 20న జరిగే లోక్ అదాలత్ లో రాజీ కుదిరించి కోర్టు కేసులు కొట్టి వేయడం జరుగుతుందని సిఐ సత్యనారాయణ తెలిపారు.

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎర్రగుంట సర్పంచ్



**ఖానాపూర్ (దస్తూరాబాద్) జూన్ 14 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం దస్తురాబాద్ మండలం ఎర్రగుంట సర్పంచ్ భూక్య పద్మ కల్యాణ్ ఆదివారం ఉద యం ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులుఉన్నారు.

## ఉప సర్పంచ్‌ల పోరం గోవర్ధన అధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్





**మామడ జూన్ 15 (ప్రజా జ్యోతి) :** మామడ మండల ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షుడిగా గోవర్ధన ప్రవీణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ ఉపాధ్యక్షుడిగా పార్పెల్లి రాజారెడ్డి, పొన్కల్ గ్రామ ఉప సర్పంచ్, ప్రధాన కార్యదర్శిగా జాదవ్ ప్రేమ్ సింగ్ (ఆరెపల్లి ఉప సర్పంచ్), కార్యదర్శిగా రమణ రెడ్డి(ఆదర్శ నగర్ ఉప సర్పంచ్) తదితరులు ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ల హక్కుల సాధనకు సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతాన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలి : ఎంపీ గడ్డం వంశీకృష్ణ






**మంచిర్యాల, 14,జూన్ (ప్రజాజ్యోతి):** ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బాధ్యతాయు తంగా పనిచేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పిలుపు నిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని పద్మావతి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, బీఎల్ఏలు, పార్టీ నాయకుల కోసం నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)అవగాహ న శిక్షణ సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటర్ల జాబితా పరిశుద్ధత ఎంతో కీలకమని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించాలని, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే వలసలు, మరణాలు, చిరునామా మార్పులు వంటి అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి ఎన్నికల అధికారులకు సహకరించాలని సూచించారు.దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల హక్కుల పరిరక్షణలో ముందుండాలని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రయత్నాలు ఎక్కడైనా జరిగితే వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి, ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముకలని కొనియాడిన ఎంపీ, ప్రతి బీఎల్ఏ ఫారం-6, ఫారం-7, ఫారం-8 ప్రక్రియలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు కూడా వాటిపై సరైన సమాచారం అందించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన అ న్నారు. పార్టీ బలోపేతం, ప్రజాస్వామ్య పరిరక్షణ అనే ద్వంద్వ లక్ష్యాలతో ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, మహిళా కాంగ్రెస్ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా 'మంచిర్యాల మోడల్' అమలు చేస్తాం



- దశాబ్దాల తర్వాత మంచిర్యాలకు దొరికిన నిజమైన విజనరీ లీడర్ ప్రేమ్ సాగర్ రావు
- మంచిర్యాల అభివృద్ధికి రాబోయే రోజుల్లో 'సింహభాగం' నిధులు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**మంచిర్యాల, 14,జూన్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల పట్టణ ప్రగతిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసల వర్షం కురిపించారు. స్థానిక ప్రజాప్రతినిధుల సంకల్పం, ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమన్వయంతో మంచిర్యాల రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని అ న్నారు. మంచిర్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకు మంచిర్యాల అభివృద్ధి నమూనాగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మేయర్ ధర్ని మధుకర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో కలిసి మంచిర్యాల పట్టణంలో పర్యటించిన సందర్భంగా రోడ్ల విస్తరణ, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించానని భట్టి విక్రమార్క తెలిపారు. అభివృద్ధి చేయాలనే పట్టుదల ఉంటే ఎంతటి మార్పునైనా సాధించవచ్చని మంచిర్యాల నిరూపించిం దన్నారు. తాము తమ నియోజకవర్గాల్లో నిధులు విడుదల చేసినా కొన్ని పనులు చేయలేకపోయా మని, అయితే మంచిర్యా లలో అభివృద్ధి పనులు జరుగు తున్న తీరు తనను ఎంతగానో ఆకట్టుకుం దని తెలిపారు. మంచిర్యాలలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలించి నేర్చుకునేలా రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీల ప్రజాప్రతిని ధులు, కమిషనర్లను ఇక్కడికి పంపించాలని తాను మంత్రి శ్రీధర్ బాబుకు సూచించినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతిని ధులు కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయి అభివృద్ధి సాధ్యమైందని కొనియాడారు.వైద్య, విద్యా రంగాల్లో మంచిర్యాల సాధిస్తున్న ప్రగతి ప్రత్యేకంగా ప్రశంసనీయమని భట్టి విక్రమార్క అన్నారు. పాదయాత్ర సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను స్వయంగా చూసినట్లు గుర్తు చేసుకుంటూ, అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని అన్నా రు. తక్కువ సమయంలోనే ప్రణాళికలు పూర్తి చేసి భూమిపూజ అనంతరం పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లడం అభినందనీ యమన్నారు. అలాగే 50 పడకల ఆసుపత్రి నిర్మాణ శైలి, విశాలమైన వరండాలు, గాలి, వెలుతురు వచ్చే విధంగా రూపొందించిన నమూనా తనను ఆకట్టుకుందని, ఆ నమూనాను వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు కూడా చూపించాలని సూచించినట్లు తెలిపారు.మంచిర్యాల ప్రజలు అదృష్టవంతులని, ఒక ప్రాంత భవిష్యత్తును 50 నుంచి 100 సంవత్సరాల ముందుగానే ఆలోచించి ప్రణాళికలు రూపొందించే నాయకత్వం ఇక్కడ ఉందని భట్టి విక్రమార్క అన్నారు. విద్య, వైద్యం, దేవాలయాల అభివృద్ధి, సాగునీటి రంగం, మౌలిక సదుపాయాల కల్పన వంటి అన్ని రంగాల్లో మంచిర్యాల వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గానికి అనేక దశాబ్దాలుగా సరైన ప్రజాప్రతినిధి లభించలేదని, ఆ లోటును ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు భర్తీ చేశారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఒక విజనరీ నాయకుడు దొరికితే ప్రాంత అభివృద్ధి ఎలా ఉంటుందో మంచిర్యాల నిరూపిస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు, నిధులు, సంస్థలను మంజూరు చేయించుకోవడమే కాకుండా, వాటి అమలులో ప్రజలంద రినీ భాగస్వాములను చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు.అధికారంలో ఉన్నామనే భావనతో నిర్ణయాలు తీసుకోవడం ఒక విధానమైతే, ప్రజలను, వ్యాపారులను, అన్ని వర్గాల స్టేక్‌హోల్డర్లను భాగస్వాము లను చేస్తూ అభివృద్ధిని ముందుకు నడిపించడం మరో విధానమన్నారు. ప్రేమ్ సాగర్ రావు రెండో విధానాన్ని అనుసరిస్తున్నారని, తోటి ఎమ్మెల్యేగా ఆయన పనితీరును చూసి గర్వపడుతున్నానని అన్నారు.ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు పనితీరుపై సరదాగా స్పందించిన భట్టి విక్రమార్క, "ప్రేమ్ సాగర్ రావు నిద్రపోతారో లేదో తెలియదు కానీ మమ్మల్ని మాత్రం నిద్రపోనివ్వడం లేదు. ఆయన వస్తున్నాడంటే లేదా ఫోన్ చేస్తున్నాడంటే ఏదో ఒక అభివృద్ధి పని కోసం అడుగుతాడని అధికారులు, సిబ్బంది, మేమంతా ముందుగానే అప్రమత్తమవుతుంటాం. వద్దన్నా వదలని నాయకుడు" అని వ్యాఖ్యానించడంతో సభలో నవ్వులు పూశాయి. పారిశ్రామికాభివృద్ధి విషయంలో కూడా ఎమ్మెల్యే చూపుతున్న చొరవను భట్టి ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాను ఎన్నోసార్లు ఇండస్ట్రియల్ పార్క్ కోసం అడిగినా ఇంకా మంజూరు కాలేదని, కానీ మంచిర్యాలకు మాత్రం ఇండస్ట్రియల్ పార్క్ మంజూరు చేయించు కోవడమే కాకుండా పనులను కూడా వేగంగా ప్రారంభించా రని ప్రశంసించారు. రాష్ట్రంలో అరుదుగా లభించే ఫిష్ పాండ్ ప్రాజెక్టును కూడా మంచిర్యాలకు తీసుకురా వడం ఆయన ప్రత్యేక కృషికి నిదర్శనమని అన్నారు. గతంలో సీఎల్పీ నేతగా ఆదిలాబాద్ నుంచి చేపట్టిన పాదయాత్ర రోజులను గుర్తు చేసుకున్న భట్టి విక్రమార్క, అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చాలామంది నమ్మలేదని, అయితే ప్రేమ్ సాగర్ రావు, అప్పటి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు వెన్నంటి నిలబడి పాదయాత్ర ను విజయవంతం చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రజల నుంచి విన్న సమస్యల పరిష్కారమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంచిర్యాల ప్రజలు మంచి నాయకత్వాన్నిఎన్నుకున్నందు కు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు, నిధుల కేటాయింపుల్లో మంచిర్యాల నియోజక వర్గానికి 'సింహభాగం' లభించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.

## మనబడి-మన బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నేతలు







**మంచిర్యాల, 14,జూన్ (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సేవా స్ఫూర్తితో చేపట్టిన "మనబడి--మన బాధ్యత" కార్యక్రమాన్ని ఆదివారం మంచిర్యాలలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమీరిశెట్టి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ప్రత్యేకంగా శ్రమదానం చేపట్టారు. చిన్నారులు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలకు తిరిగి వచ్చేలా చెత్తాచెదారాన్ని తొలగించి, తరగతి గదులను నీటితో కడిగి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా అమీరిశెట్టి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. అలాగే రానున్న రోజుల్లో రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, ఆకుల అశోక్ వర్ధన్, బొట్ల సత్యనారాయణ, మేరెడ కొండ శ్రీనివాస్, ముల్కల కుమార్, ఆడెపు రాజబాబు, బెల్లంకొండ మురళీధర్, ముచ్చకుర్తి కిషోర్, నరేందర్, ఇప్ప సురేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారుల సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం







- తెలంగాణ ఉద్యమ విజయానికి కళాకారుల కృషి మరువలేనిది
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల, 14,జూన్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యమ కళాకారులు పోషించిన పాత్ర ఎంతో గొప్పదని, వారి త్యాగాలు, కృషి తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఉద్యమ కళాకారుల సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సమయంలో విశేష సేవలందించిన పలువురు ఉద్యమ కళాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యమ కళాకారుల పాత్ర కీలకమైందన్నారు. ఉద్యమ కాలంలో పాటలు, నృత్యాలు, బుర్రకథలు, జానపద కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి తెలంగాణ ఆకాంక్షను బలంగా వినిపించారని కొనియాడారు. ఉద్యమ విజయానికి కళాకారులు తమ ప్రతిభను అంకితం చేసి విశేషంగా కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ఉద్యమ కళాకారులు ప్రజలను ఏకం చేయడంతో పాటు ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఇంటికి చేరవేశారని తెలిపారు. వారి కృషి, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, తెలంగాణ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారి అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు ఎక్కడ.. తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తుంచుకోవడం, వారికి తగిన గౌరవం కల్పించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఉద్యమ చరిత్రను భావితరాలకు చేరవేయడం లో కళాకారులు మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ కళాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం తర్వాత సన్మానిత కళాకారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## బొగ్గు పెన్షన్ పెంపుపై చర్యలకు ఝార్ఖండ్ ప్రభుత్వం ఆదేశాలు

**మంచిర్యాల, 14,జూన్ (ప్రజా జ్యోతి) :** బొగ్గు గని పెన్షన్‌దారుల పెన్షన్ పెంపు, సంక్షేమ చర్యలు మరియు విశ్రాంత బొగ్గు కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించి అఖిల భారత బొగ్గు పెన్షనర్స్ అసోసియేషన్ చేసిన వినతిపై ఝార్ఖండ్ ప్రభుత్వం స్పందించింది.అసోసియేషన్ జాతీయ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించిన ఝార్ఖండ్ రాష్ట్ర గనులు మరియు భూగర్భ శాఖ, సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (సీసీఎల్) ఛైర్మన్-కమ్-మేనేజింగ్ డైరెక్టర్‌కు అధికారికంగా లేఖ రాసింది.ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా అందిన ప్రజావినతిని పరిగణనలోకి తీసుకుని,



వినతిపత్రంలో ప్రస్తావించిన అంశాలను నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని, తీసుకున్న చర్యల వివరాల ను దరఖాస్తుదారునికి తెలియజేయాలని గనుల డైరెక్టరేట్ సూచించింది. ఈ పరిణామం బొగ్గు పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి సానుకూల ముందడుగుగా భావిస్తున్నా మని బొగ్గు పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు తెలిపారు. పెన్షన్ పెంపుతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇతర డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం మరియు బొగ్గు సంస్థలు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు.దీర్ఘకాలంగా పెన్షన్ పెంపు కోసం పోరాటం చేస్తున్న విశ్రాంత బొగ్గు కార్మికులకు ఝార్ఖండ్ ప్రభుత్వ స్పందన ఆశాజన కంగా మారిందని, ఈ అంశంపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం వెలువడుతుందని పెన్షనర్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గోదావరి నదిలో భద్రతా చర్యలు కట్టుదిట్టం



**బాసర జూన్ 14 (ప్రజా జ్యోతి) :** ఇటీవల గోదావరి నదిలో స్నానానికి వెళ్లిన ముగ్గురు అన్నదమ్ములు మృతి చెందిన విషాద ఘటన నేపథ్యంలో బాసరలో దేవస్థానం, పోలీసు అధికారులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని గోదావరి నది పరిసర ప్రాంతాల్లో హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. అలాగే నదిలో ప్రమాదకర ప్రాంతాలకు భక్తులు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గోదావరి నదిలో లోతట్టు ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా ఇనుప జాలీలు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం ఆలయ సిబ్బంది మైక్‌ల ద్వారా నిరంతరం హెచ్చరికలు, అవగాహన సందేశాలు ప్రసారం చేస్తున్నారు. భక్తులు నదిలో స్నానాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నిషేధిత ప్రాంతాల్లోకి వెళ్లరాదని సూచిస్తున్నారు. గోదావరి నది తీర ప్రాంతాల్లో ఆలయ హోమ్ గార్డులు, పోలీసు సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ భద్రతా ఏర్పాట్లను సీఐ దీపక్ పర్యవేక్షించగా, ఆలయ సిబ్బంది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు కూడా అధికారుల సూచనలను పాటించి సహకరించాలని అధికారులు కోరారు.

## ఎఫ్ సిఐ గోదాము నిర్మించండి

- తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చేర్మెన్ డీకే అరుణను కలిసి మాజీ ఎంపీపీ రమణ రావు



**కుంటాల జూన్ 14 (ప్రజాజ్యోతి) :** కుంటాల మండలలో ఎఫ్ఐసి, గోదాము నిర్మించలని ఫుడ్ కార్పొరేషన్ చేర్మెన్ కు వినతి పత్రం అందించిన మాజీ ఎంపీపీ రమణ రావు,మండల వ్యాప్తంగా రైతులు మొక్కజొన్న వరి ధాన్యం పంటతో పాటు పొద్దుతిరుగుడు, సోయా జొన్న పంటలను పండిస్తున్నరు రైతులుకు అధిక దిగుబడులు రావడంతో ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరని కుంటాల మండలంలోని ఎఫ్ సి ఐ గోదాము నిర్మిస్తే,కుంటాలతో పాటు మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన రైతుల పంటను నిలువ చేసుకునేందుకు విలుగ ఉంటుందని, కుంటాల మండల రైతుల తరపున జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ రమణ రావు తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చెర్ పర్సన్ డికె అరుణ ను కలిసి వినతి పత్రం అందించారు, సానుకూలంగా స్పందించిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి రైతన్నకు ఆసరాగాని నిలుస్తమని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు సదాశివ్ పటేల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాసర క్షేత్రానికి కొనసాగుతున్న భక్తుల రద్దీ..



**బాసర జూన్ 14(ప్రజా జ్యోతి) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ముందుగా గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, నదీ తీరాన ఉన్న శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకున్నారు. అక్షరాభ్యాసం నిర్వహించేందుకు వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులు ఆలయంలోని అక్షరాభ్యాస మండపంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అక్షరాభ్యాసాలు, దర్శనాల కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. దర్శనం, అక్షరాభ్యాస కార్యక్రమాలు సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

## గజ్జలమ్మ దేవికి ప్రత్యేక పూజలు



**కుంటాల జూన్ 14 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రమైన కుంటాలలో ప్రసిద్ధి గంచిన గ్రామ ఇలావేల్పు గజ్జలమ్మ, ముత్యాలమ్మ,మహాలక్ష్మి అమ్మవర్ల, ఆలయలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించరు,అరతి, అర్చన, అభిషేకలు చేశారు,నిజామాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్ర, జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని కోరికలు తీర్చే తల్లికి కోడెలు కోసి బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా అమ్మ వరికి బోనం దీప నైవేద్యలు సమర్పించి వ్యవసాయలు పనులు ప్రారంభిస్తామని అమ్మవారి ఆశీస్సులతో అధిక దిగుబడులతో సిరులు కురుస్తాయని భక్తులు అన్నారు, ఆలయ పూజారి ఆధ్వర్యంలో జరిగిన పల్లకి సేవలో పాల్గొని తీర్థం ప్రసాదలు అందిపుచ్చుకున్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామికి వెండి గంట వితరణ

మల్దకల్ జూన్ 14(ప్రజా జ్యోతి):
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గట్టు మండలం చాగదోన గ్రామానికి చెందిన దిడ్డి రాధా కిషన్ రావు అనే భక్తుడు 751 గ్రాముల వెండి గంటను అందజేశారు.ఆదివారం ఉదయం దేవాలయంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు





అర్చకులకు అందజేసి పూజలు నిర్వహించారు.ప్రతిరోజు స్వామి వారి మంగళహారతి కార్యక్రమంలో వెండి గంటను వినియోగించాలని భక్తుడు కోరారు.అనంతరం ఆలయ చైర్మన్ వారికి స్వామివారి శేష వస్త్రం,చిత్రపటం అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి పూజారులు, అర్చకులు మధుసూదనాచారి,రమేష్,కరణం నాగేష్,టీచర్ సురేంద్రరావు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లి లేని చిన్నారికి సహపాఠుల అండ

- మృతిచెందిన స్నేహితురాలి కుమార్తెకు రూ.50 వేల ఆర్థిక సహాయం

వనపర్తి ప్రతినిధి, జూన్ 14 (ప్రజాజ్యోతి):
కాలం గడిచినా స్నేహబంధం చెదరలేదని, కష్టకాలంలో తోటి స్నేహితులకు అండగా నిలవడమే నిజమైన స్నేహమని పెద్దమందడి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2005–06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిరూపించారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలు రేణుక అనారోగ్యంతో మృతిచెందడంతో, ఆమె కుమార్తె భవ్యశ్రీ భవిష్యత్తుపై ఆందోళన చెందిన సహపాఠులు కలిసి ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించారు. పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన రేణుక నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆమె సహపాఠులు చిన్నారి భవ్యశ్రీకి అండగా నిలవాలని నిర్ణయించారు. అందుకోసం 2005–06 బ్యాచ్‌కు చెందిన స్నేహితులంతా కలిసి విరాళాలు సేకరించి రూ.50 వేల నిధిని సమకూర్చారు. సేకరించిన మొత్తాన్ని భవ్యశ్రీ పేరుపై బ్యాంకులో ఫిక్స్‌డ్



డిపాజిట్‌గా జమ చేయాలని నిర్ణయించారు. చిన్నారి ఉన్నత చదువులు పూర్తి చేసుకుని మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించిన వారు, భవిష్యత్తులో కూడా విద్యాభ్యాసానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారికి ధైర్యం చెప్పిన పూర్వ విద్యార్థులు, రేణుక కుటుంబానికి తమ అండ ఎప్పటికీ ఉంటుందని భరోసా కల్పించారు. మానవత్వం, స్నేహానికి ప్రతీకగా నిలిచిన ఈ చర్యను గ్రామస్థులు, స్థానిక ప్రజలు అభినందించారు.

## నేటి నుంచే పాఠశాలలు ప్రారంభం

గద్వాల జూన్14(ప్రజా జ్యోతి):
నేటి నుంచే పాఠశాలలు ప్రారంభం తెలంగాణ జూన్ 15 నుండి 2026–27 విద్యా సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి.విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా అన్ని రూట్లలో తగినన్ని స్కూల్ బస్సులు నడపాలని టీజీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి ఆదేశించారు. ఈ విద్యాసంవత్సరంలో



227 పనిదినాలు ఉన్నాయి.గ్రామీణ విద్యార్థుల టైమింగ్స్‌కు అనుగుణంగా బస్సులు నడపాలని,పాత రూట్లను పునరుద్ధరించాలని,సమయపాలన పాటించాలని,అవసరమైతే అదనపు ట్రిప్పులు నడపాలని సూచించారు.

## పుట్టిన గడ్డా రుణం తీర్చుకుంటా..!

నాగర్ కర్నూల్ జూన్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
జన్మనిచ్చిన తల్లిదండ్రుల.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే విధంగా చదువుతున్న విద్యార్థులకు చేయూతనిస్తామని, విజయ దేవరకొండ రష్మిక మందాన దంపతులు స్పష్టం చేశారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండల తుమ్మనిపేట గ్రామం సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సినీ హీరో విజయ దేవరకొండ స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని 45 ప్రభుత్వ పాఠశాల కు సంబంధించిన తొమ్మిదవ తరగతి పదవ తరగతి మొదటి రెండవ స్థానంలో ర్యాంకులు సాధించిన, విద్యార్థి విద్యార్థినీలకు మొదటి బహుమతి పదివేల 16 రూపాయలు రెండో బహుమతి 5వేల 16 రూపాయల చెక్కులను విజయ దేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సినీ హీరో విజయ దేవరకొండ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల ఆదేశాల మేరకు పుట్టిన ఊరు రుణం తీర్చుకునే విధంగా, అభివృద్ధి సామాజిక కార్యక్రమంలో భాగంగానే తమ ట్రస్టు ద్వారా విద్యార్థులకు నేడు స్కాలర్షిప్లు అందజేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో నాగర్కర్నూల్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మా సమస్త ద్వారా పలు సంక్షేమ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని విజయ దేవరకొండ స్పష్టం చేశారు. అదేవిధంగా ఉత్తమ నటి ప్రముఖ హీరోయిన్ రష్మిక మందాన మాట్లాడుతూ తమ సొంత మామ అత్తగారి ఊర్లో విద్యలో ప్రావీణ్యం సాధించిన విద్యార్థినులకు స్కాలర్షిప్ లో అందించడం సంతోషాన్నిచ్చిందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఏకాగ్రతతో లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు హీరోయిన్ రష్మిక మందాన సూచించారు. తమ సొంత గ్రామానికి ప్రముఖ హీరో హీరోయిన్ రావడం ద్వారా అచ్చంపేట నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో విజయ దేవరకొండ తల్లిదండ్రులు మాధవి గోవర్ధన్ రావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీఈఓ రమేష్ కుమార్, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థినిలు అన్ని పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## సంకల్పంతో.. ఉన్నతా శిఖరాలను అధిరోహించవచ్చు

- నల్లమల్లలో సినీ తారల సందడి
- విజయ దేవరకొండ ట్రస్టు ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత
- విద్యార్థులకు క్రమశిక్షణ తప్పనిసరి
- విజయ దేవరకొండ, రష్మిక మందాన
- ప్రభుత్వ విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం
- స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట జూన్ 14( ప్రజా జ్యోతి)
విద్యార్థులకు సంకల్పం ఉంటే, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను..అధిరోహించవచ్చని, పాన్ అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం తుమ్మన్పేట గ్రామానికి చెందిన, సినీ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, గ్రామంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ దేవరకొండ ట్రస్ట్ ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గంలోని 45 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులకు స్కూళ్లలో మొదటి రెండో ర్యాంకు సాధించిన 180 మంది విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీఈఓ రమేష్ తో కలిసి పదివేల 16, 5016 రూపాయలు చెక్కులను విద్యార్థులకు స్టార్ హీరో విజయ్ దేవరకొండ అందజేశారు. ఈ పేర్కొన్నారు. అదేవిధంగా నాగర్కర్నూల్ జిల్లాను రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచినందుకు.. డీఈఓ రమేష్ కుమార్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణకు అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన టీచర్స్ హెడ్మాస్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా హీరోయిన్ రష్మిక మందాన మాట్లాడుతూ.. తమ సొంత అత్తగారి గ్రామంలో విద్యార్థులకు విజయ దేవరకొండ ట్రస్టు ద్వారా చెక్కులు అందజేసి, చేయూతనివ్వడం సంతోషాన్ని నిచ్చిందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ స్టార్ హీరో, హీరోయిన్ అయినప్పటికీ తన సొంత గ్రామాన్ని మరవకుండా, సొంత







సందర్భంగా స్టార్ హీరో విజయ దేవరకొండ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న, క్రమశిక్షణతో పాటు ఆశయంతో ముందుకెళ్తే, ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలకు అధిరోహించడం సాధ్యమని విజయ దేవరకొండ ఇండియా సినీ హీరో విజయ దేవరకొండ రష్మిక మందాన స్పష్టం చేశారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 44 స్కూళ్ల విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి, ఎంతోమందికి ఆదర్శంగా నిలవాలని హీరో హీరోయిన్ కి కోరారు.
దీంతో స్టార్ హీరో హీరోయిన్లు దర్శనం ఇవ్వడంతో తుమ్మన్ పెట్ గ్రామంలో సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఉమామహేశ్వరున్ని దర్శించుకున్న కలెక్టర్

- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు
- ఆశీర్వాదాలు అందజేసిన ఆలయ అర్చకులు

అచ్చంపేట జూన్ 14( ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, ప్రకృతి సోయగాల నడుమ వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆలయంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ప్రత్యేక అర్చనలు, అభిషేక పూజలలో పాల్గొని జిల్లాలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం అభివృద్ధి చెందాలని, జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ తల్లిదండ్రులు ,కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, ఆశీస్సులు పొందుతారని అర్చకులు వివరించారు. దర్శనం అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించి భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న చర్యలపై వివరాలు సేకరించారు. ఆలయ పరిసరాల్లో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదిస్తూ కొంతసేపు గడిపారు. ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక ప్రశాంతత, చారిత్రక వైభవానికి





హేమంత కేశవ్ పాటీల్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థాన అర్చకులు, ఆలయ అధికారులు..సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగాఆహ్వానించారు.
అనంతరం కలెక్టర్ కుటుంబ సమేతంగా స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యం, ఆధ్యాత్మిక వైభవం గురించి వివరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఈ క్షేత్రం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిందని, ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి తరలివచ్చి స్వామివారి ప్రతీకగా నిలిచిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం సందర్శన కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల హక్కుల కోసం జూన్ 20 సభను విజయవంతం చేయండి

సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి.
విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం మహబూబ్ బాషా అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించారు ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి బడ్జెట్లో కోత విధించడం జరిగింది. పథకం పేరు మార్చి రోజుకు రెండుసార్లు ఫోటోలు దింపే పద్ధతి వల్ల కూలీలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. పాత పద్ధతిలోనే ఈ వ్యవస్థ ఉండాలని 200 రోజులు పని దినాలు రోజుకు 600 కూలి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుందని, ఈ సందర్భంలోనే మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జూన్ 20, 21, 22వ తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది. జూన్ 20న రాష్ట్ర స్థాయి బహిరంగ సభ ఉంటుంది, ఈ సభకు ముఖ్యఅతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ హాజరవుతున్నారు కాబట్టి, ఈ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమైన నేటికీ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలలో వడ్లు ఇంకా కొనుగోలు కాక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు, యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి, రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని మండల కమిటీ సమావేశంలో నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ పాషా, రవిప్రసాద్, మండల నాయకులు వి కృష్ణయ్య ,ఆశన్న, ఈశ్వర్, సిహెచ్ వెంకటయ్య, ఖాజా హుస్సేన్, నిరంజన్, బాల గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మాంటేస్సోరి విద్యా సంస్థ పై చర్యలేవి

-అనధికారికంగా వసతిగృహం నడుపుతున్న మాంటేశ్వరి విద్య సంస్థ పై జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 14:
జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాల మాంటేశ్వరి స్కూల్ యజమాన్యం అనధికారికంగా వసతి గృహం నడుపుతున్న కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు బి.నరసింహ ప్రధాన కార్యదర్శి జి. రాజు ప్రశ్నించారు. మాంటేశ్వరి వసతి గృహంలో జరుగుతున్న అక్రమాలు విద్యా శాఖ అధికారుల పాత్ర అనే అంశంపై ఈనెల 16న మంగళవారం రోజు ఉదయం10గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం అల్లంపూర్ కెవిపిఎస్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వసతి గృహం నడుపుతున్న యాజమాన్యం ఇస్తున్న కాసులకు కక్కుర్తి పడి అటువైపు విద్యాశాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శించారు.మాంటేశ్వరి పాఠశాలలో వసతి గృహానికి అనుమతి ఇవ్వలేదని విద్యాశాఖ అధికారులు చెబుతున్న వసతి గృహం పేరుతో విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు.మండల విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల పాఠశాలను వారికి ఇష్టం వచ్చినట్లు అడ్డగోలుగానడుపుతున్నారని అన్నారు గత 3రోజులుగా వసతి గృహంపై పత్రికలలో సోషల్ మీడియాలో వివాదం జరుగుతున్న చర్యలు తీసుకోవడానికి మండల విద్యా శాఖ అధికారిభయపడుతున్నారని అన్నారు.ఉపాధి ఉద్యోగాలలో తెలంగాణ లో ఉన్న స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజులనునియంత్రించాలని వసతి గృహంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని విధుల
నుండితొలగించిన ఉద్యోగులను కార్మికులను తిరిగి తీసుకోవాలని విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు నిరుపేద విద్యార్థులకు కేటాయించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 16న జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి ఉద్యోగ కార్మిక రైతు సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేధావులు ప్రజలు పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS.

నారాయణపేట ప్రతినిధి జూన్ 14 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్లు నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గృహహింస, లైంగిక వేధింపులు లేదా ఇతర ఏ విధమైన అన్యాయాలకు



గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు. విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినులు బస్టాండ్లు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, కాలనీలు వంటి ప్రాంతాల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు గురైనప్పటికీ, ఉద్యోగ మహిళలు తమ కార్యాలయాల్లో వేధింపులకు గురైనప్పటికీ వెంటనే షీ టీమ్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు మరియు బాలికలపై జరిగే వేధింపుల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గృహహింసకు గురవుతున్న మహిళలు కూడా మౌనంగా బాధపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధితులకు అవసరమైన న్యాయం అందించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళల ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాల్లో మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే సమయంలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మైనర్ బాలికలను వేధించడం, లైంగికంగా వేధించడం వంటి ఘటనల్లో సంబంధిత నిందితులపై పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేని మహిళలు, బాలికలు లేదా వారి కుటుంబ సభ్యులు షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు .

## అశాస్త్రీయ వేతన సవరణను వెనక్కి తీసుకోవాలి సిఐటియూ

గద్వాల ప్రజా జ్యోతి జూన్ 14:
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల సవరణ అశాస్త్రీయమని,కార్మికుల జీవన పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరరావు విమర్శించారు.గద్వాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కనీస వేతనం రూ.26,000 ప్రకటించాలని,కాంట్రాక్టు,



అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.జూన్ 20న మహబూబ్‌నగర్‌లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు కార్మికులు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ రసింహ,జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాపూర్వవిద్యార్థులఆత్మీయ సమ్మేళనం

నారాయణపేట ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి
నారాయణపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ హాల్లో నారాయణ పేట పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన పాఠశాల 2004–05 పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే వేదికపై కలుసుకుని ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఒకే తరగతి గదిలో చదువుకొని వివిధ ఉద్యోగాలు వ్యాపార రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 21 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలవడంతో అలనాటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.



తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీస్సులుపొందారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యాంతం అత్యంత ఉత్సాహ భరితంగా కొనసాగింది. తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయ బృందం అంబదాస్, ఆంజనేయులు, వినోద్ కుమార్, అనురాధ, శశికళ, హిమాన్షు కుమార్ తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖాజా మయినుద్దీన్ జన్మదిన వేడుకలు

అడ్డాకుల, జూన్ 14 ( ప్రజా జ్యోతి )
అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన సనా ట్రేడర్స్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు ఖాజా మయినుద్దీన్ జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాజా మయినుద్దీన్‌ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ సమాజ సేవకుడిగా, ప్రజా సేవకుడిగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని పార్టీ నాయకులు, యువకులు అభిలషించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు కాజాగౌరి, అడ్డాకుల గ్రామ ఉపసర్పంచ్ సాయి సాగర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొడ్డు రమేష్, మహేష్ యాదవ్, జంగీర్, గోరి బాలరాజు, నిరంజన్, గోరి శ్రీనివాస్ యాదవ్, లతీఫ్, పాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ జెండా పండుగ

- జెండా ఆవిష్కరించిన డాక్టర్ బోడ అనిల్ కుమార్



**ఖానాపురం/జూన్ 14(ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా యువ నాయకుడు డాక్టర్ బోడ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా టిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుంట్ల కవితను సీఎంను చేయడమే టిఆర్ఎస్ పార్టీ నాయకుల లక్ష్యమని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నర్సంపేట నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పార్టీ పాంచ జన్యం లాంటి వినూత్నమైన ఐదు పథకాల గురించి క్లుప్తంగా ప్రజలకు వివరించారు. రాబోయే రోజులలో నర్సంపేట నియోజకవర్గ పరిధిలో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలను కైవసం చేసుకునే విధంగా అందరూ సంఘటితమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణకు తరలివచ్చిన యువకులు మహిళలు రైతులకి కృతజ్ఞతలు తెలిపారు. జెండా పండుగకు మహిళా నాయకురాలు ఐశ్వర్య ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో జమున, సరోజ విమల, స్వాతి, సౌమ్య, నందిని ఐలమ్మ, వినోద్, సురేష్, రాజు నాయక్ ,వంశీ, రాజేష్, కుమార్ అరుణ్ యాదవ్ ,అభిలాష్ గౌడ్ ప్రవీణ్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు

## సోషలిజం ద్వారానే సమాజ మార్పు సాధ్యం

- ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా సజీవంగానే ఉంటుందిలి
- సిపిఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవి



**బచ్చన్నపేట జూన్ 14ప్రజా జ్యోతి :** సమాజ మార్పు సోషలిజం ద్వారానే సాధ్యమని ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్ర జెండా సజీవంగా ప్రజల మధ్యనే ఉంటుందని సిపిఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవి అన్నారు . బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం జనగామ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఈరోజుకు రెండో రోజుకు చేరుకున్నాయని ఈ శిక్షణ తర్వాత లకు ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర ఆవశ్యకత అనే అంశంపై సిపిఎం రాష్ట్ర నాయకులు క్లాస్ బోధించి అనంతరం వారు మాట్లాడుతూ ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందన్నారు. ఎర్రజెండాతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రాబోవు కాలం అంతా ఎర్ర జెండా రాజ్యమే అని వారన్నారు. ఆనాటి అమరవీరుల త్యాగాలను వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడం కోసం ఈ శిక్షణా తరగతులు జరుపుతారు అన్నారు. రెండవ పూట క్లాసును సిపిఎం రాష్ట్ర నాయకులు మూడా శోభన్ నాయక్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు, కూలీ, వ్యతిరేక 4 లేబర్ కోడ్, విద్యుత్ సవరణ చట్టం, విబిజి రామ్ జి వంటి చట్టాలను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. దేశ సంపద పకృతి వనరులు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఆదాయం అంబానీలకు గుమ్మరించి ప్రజలపై అధిక పన్నులు భారాలు మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజుయాదగిరి, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, ఎండి అజారుద్దీన్, భూక్య చందు నాయక్, మండల కమిటీ సభ్యులు బండకింది బాల నారాయణ, బైరగోని బలరాములు, పర్వతం నర్సింలు,తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, రామగళ్ళ అశోక్,కనకయ్య, సుభాషిణి,మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా మల్లికార్జున్




**భీమదేవరపల్లి జూన్ 14 ప్రజా జ్యోతి :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన కమిటీని 20 వంశస్తుల యాదవ కుల పెద్దలు, సభ్యుల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవస్థానం చైర్మన్‌గా జక్కుల మల్లికార్జున్ ఎన్నిక కాగా, వైస్ ప్రెసిడెంట్లుగా దొండ ఐలయ్య, గిరబోయిన కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ముడికే భిక్షపతి, క్యాషియర్‌గా జక్కుల రాజమౌళి ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ జక్కుల మల్లికార్జున్ మాట్లాడుతూ, శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వార్షిక ఉత్సవాలు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులందరితో కలిసి కృషి చేస్తామని చెప్పారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన యాదవ కుల పెద్దలు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుల పెద్దలు మాట్లాడుతూ ఆలయ నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ భక్తుల విశ్వాసాలను నిలబెట్టే విధంగా కమిటీ పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, గ్రామ ప్రముఖులు, యువకులు, భక్తులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## యాదవ విద్యా వంతుల వేదిక

స్టేట్ కౌన్సిల్ సమావేశంకు హాజరైన జయశంకర్ భూపాలపల్లి విద్యావంతులు



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జూన్ 14 :** ఆదివారం రోజున, హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో స్టేట్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వెంకట్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల హక్కుల కోసం ఉద్యమించాలని, యాదవుల సమస్యల పై పోరాడాలని యాదవులు విద్య ఉద్యోగం ఆర్థిక సాంఘిక సాంస్కృతిక మరియు రాజకీయ రంగాలలో జనాభా దామాషా పద్ధతిలో భాగస్వాములు కావాలని, అన్ని జిల్లాల కమిటిలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో యాదవుల హక్కుల సాధన కోసం 25 తీర్మానాలు ప్రకటించడం జరిగినది. అనంతరం బార్ కౌన్సిలింగ్ మెంబర్ ఎన్నికైన సందర్భంగా చలగాని వెంకట్ ను జిల్లా కమిటీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా యాదవ విద్యావంతుల వేదిక అద్యక్షులు నూనె సుధాకర్ యాదవ్,వైస్ ప్రెసిడెంట్ మంతపురి రాజేష్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సంగ రాజ్ కుమార్ యాదవ్, కోశాధికారి పోలవేని మహేందర్ యాదవ్, ఈ.సి. మెంబర్ కొమ్ము దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు.

# పునర్జీవం పొందుతున్న గ్రామీణ క్రీడలు

- గోలీల ఆటలో సందడి చేసిన యువత..

**పర్వతగిరి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** స్మార్ట్‌ఫోన్‌లు, వీడియో గేమ్స్, సోషల్ మీడియా వంటి డిజిటల్ వినోదాల ప్రభావం రోజురోజుకూ పెరుగుతున్న ప్రస్తుత కాలంలో కనుమరుగవుతున్న మన సంప్రదాయ గ్రామీణ క్రీడలకు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ యువత మళ్లీ ఊపిరి పోశారు. ఆదివారం గ్రామానికి చెందిన యువకులు మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు స్వస్థలంలో ఒకచోట చేరి శతాబ్దాల చరిత్ర కలిగిన గోలీల ఆట ను ఉత్సాహంగా నిర్వహించారు. ఒకప్పుడు ప్రతి గ్రామంలో పిల్లలు, యువకులందరూ ఎంతో ఆసక్తిగా ఆడే గోలీల ఆట నేడు ఆధునిక జీవనశైలితో పాటు డిజిటల్ వినోదాల ప్రభావంతో దాదాపు కనుమరుగైపోయింది. నేటి తరం చిన్నారుల్లో చాలామందికి ఈ ఆట గురించి కనీస అవగాహన కూడా లేకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి పరిస్థితుల్లో కల్లెడ గ్రామ యువకులు పాత సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ గోలీల ఆటను నిర్వహించడం విశేషంగా నిలిచింది. గ్రామ పరిసర ప్రాంతంలోని ఖాళీ స్థలంలో నేలపై గుంతలు తీసి, సంప్రదాయ నిబంధనల ప్రకారం గోలీలను గురిచూసి కొడుతూ యువకులు ఆటలో మునిగిపోయారు. ఆటలో గెలుపోటముల కంటే స్నేహబంధాలు, సరదా సంభాషణలు, చిన్ననాటి జ్ఞాపకాలే ఎక్కువగా కనిపించాయి. యువకుల ఉత్సాహాన్ని చూసి గ్రామ పెద్దలు సైతం అక్కడికి చేరుకుని తమ బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

**ఏకాగ్రత, చురుకుదనానికి గోలీల ఆట :** గోలీల ఆట కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా పిల్లల్లో ఏకాగ్రత, లక్ష్యసాధన, నిర్ణయ సామర్థ్యం, చేతి-కంటి సమన్వయం వంటి నైపుణ్యాలను పెంపొందిస్తుందని పెద్దలు తెలిపారు. ఈ ఆట ద్వారా శారీరక చలనం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. స్మార్ట్‌ఫోన్‌ల బానిసత్వానికి ప్రత్యామ్నాయం ఈ సందర్భంగా ఆటలో పాల్గొన్న యువకులు మాట్లాడుతూ, ప్రస్తుతం పిల్లలు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, వీడియో గేమ్‌లకే పరిమితమవుతున్నారని, దీంతో శారీరక చలనం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి గ్రామీణ క్రీడలు పిల్లలను బయటకు తీసుకువచ్చి స్నేహితులతో కలిసి సమయం గడిపే అవకాశం కల్పిస్తాయని చెప్పారు. గ్రామీణ ఆటలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. సంస్కృతి పరిరక్షణకు యువత ముందుకు రావాలి : మన పూర్వీకులు అందించిన సంప్రదాయ ఆటలు కేవలం వినోద సాధనాలు మాత్రమే కాకుండా గ్రామీణ సంస్కృతికి ప్రతీకలని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ ఆటల ద్వారా సామాజిక బంధాలు బలపడటంతో పాటు గ్రామాల్లో ఐక్యత పెరుగుతుందని తెలిపారు. కనుమరుగవుతున్న సంప్రదాయ క్రీడలను తిరిగి ప్రోత్సహించేందుకు యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కల్లెడ గ్రామ యువకుల ఈ వినూత్న ప్రయత్నాన్ని గ్రామస్థులు అభినందిస్తూ, భవిష్యత్తులో కబడ్డీ, కోకో, గిల్లీదండా, తొక్కుడు బిళ్ల వంటి ఇతర గ్రామీణ క్రీడలను కూడా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముంజ శ్రావణ్ గౌడ్, ఎర్రబెల్లి శ్రేయాన్ రాజేశ్వరరావు, హంజద్ పాషా, ముదుర కోల రాజు, వడ్లకొండ రంజీత్, దొమ్మటి భరత్, ముంజాల అరవింద్, ముదురకోల శ్రీకాంత్, మధు, మల్లేష్ తదితర యువకులు పాల్గొన్నారు.

# ఖాకీ కామాంధుడి కీచకత్వం






- వివాహితను పెళ్లి పేరుతో మోసం చేసిన ఎస్ఐ
- న్యూడ్ ఫొటోలతో బ్లాక్‌మెయిల్ - లైంగిక దాడుల ఆరోపణలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 14, (ప్రజా జ్యోతి) :** చట్టాన్ని కాపాడాల్సిన పోలీస్ అధికారి ఓ వివాహిత జీవితాన్ని నరకప్రాయం చేశాడన్న ఆరోపణలు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కలకలం రేపుతున్నాయి. సీసీఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గోదారి రాజ్‌కుమార్‌పై ఓ వివాహిత లైంగిక దాడి, బెదిరింపులు, మోసం చేసినట్లు ఫిర్యాదు చేయడంతో హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. కుటుంబ కలహాల నేపథ్యంలో 2022లో ఆమె హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా, అప్పట్లో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాజ్‌కుమార్ పరిచయమయ్యాడు. న్యాయం చేస్తానని నమ్మించి, అనంతరం పెళ్లి చేసుకుంటానని చెప్పి ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించాడని ఆరోపించింది. ఈ క్రమంలో రెండుసార్లు గర్భం దాల్చగా బలవంతంగా గర్భస్రావాలు చేయించాడని ఫిర్యాదులో పేర్కొంది. తరువాత పెళ్లి విషయమై నిలదీయగా తన వద్ద ఉన్న వ్యక్తిగత ఫొటోలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేశాడని, పలుమార్లు హోటళ్లకు తీసుకెళ్లి లైంగిక దాడులకు పాల్పడ్డాడని బాధితురాలు ఆరోపించింది. ఫోన్ నంబర్‌ను ట్రాక్ చేస్తూ నిరంతరం వేధింపులకు గురిచేశాడని తెలిపింది. వేధింపులు తీవ్రం కావడంతో బాధితురాలు హైదరాబాద్‌లోని ఉన్నత పోలీస్ అధికారులను ఆశ్రయించింది. వారి ఆదేశాల మేరకు భరోసా కేంద్రంలో బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి కేసును హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్ఐ రాజ్‌కుమార్‌పై లైంగిక దాడి, బెదిరింపులు, మోసం తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా, నిందితుడు గతంలో అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైనట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది.

# రక్తదానంలో కిట్స్‌కు గవర్నర్ ప్రశంసా పురస్కారం





- వరుసగా మూడో ఏడాది అత్యున్నత పురస్కారం సాధించిన కిట్స్ విద్యార్థులు



**హసన్‌పర్తి, జూన్ 14(ప్రజాజ్యోతి) :** సామాజిక సేవలో ముందంజలో నిలుస్తూ పేదల ప్రాణరక్షణకు తోడ్పడిన కిట్స్ వరంగల్ జాతీయ సేవా పథక బృందం రాష్ట్రస్థాయిలో మరోసారి అరుదైన గౌరవాన్ని అందుకుంది. 2025--26 విద్యా సంవత్సరంలో అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించి దానం చేయడంలో విశేష కృషి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అత్యున్నత రక్తదాత ప్రేరేపక ప్రశంసా పురస్కారాన్ని అందుకుంది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి, జాతీయ సేవా పథక కార్యక్రమ అధికారి డాక్టర్ సీహెచ్. సతీష్ చంద్ర ఈ పురస్కారాన్ని స్వీకరించారు. వరుసగా మూడో ఏడాది ఈ గౌరవాన్ని సాధించడం కిట్స్ విద్యార్థుల సేవాభావానికి నిదర్శనమని ప్రిన్సిపాల్ తెలిపారు.



ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదానం అనేక మంది ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ అని పేర్కొన్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా రక్తదానం చేస్తున్న దాతలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. “మానవత్వపు ఒక చుక్క రక్తాన్ని దానం చేయండి.. ప్రాణాలను కాపాడండి” అనే ఈ ఏడాది దినోత్సవ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ రక్తదానం కేవలం సేవా కార్యక్రమం మాత్రమే కాకుండా ఒక ప్రాణానికి జీవనదానమని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ విజయంపై కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్ తదితరులు జాతీయ సేవా పథక బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో భారత రెడ్‌క్రాస్ సంఘం ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి




- డీఎంహెచ్ఓ డా. ఎస్.డి. రాంకుమార్..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 14 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో డిఎంహెచ్వో డాక్టర్ ఎస్.డి రాంకుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం బ్లడ్ బ్యాంక్ ఎదుట వైద్య ఆరోగ్య సిబ్బంది, శిక్షణలో ఉన్న విద్యార్థులతో కలిసి రక్తదాతల దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా డా. రాంకుమార్ మాట్లాడుతూ,, ఈ ఏడాది ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని “మానవత్వం యొక్క ఒక చుక్క -- రక్తదానం చేయండి, ప్రాణాలను కాపాడండి” అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో రక్తదానంపై ఉన్న అపోహలు, అనుమానాలను నివృత్తి చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చే వారికి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరమే రక్తాన్ని సేకరిస్తారని ప్రజలకు తెలియజేయాలన్నారు. దేశ జనాభాలో కనీసం ఒక శాతం మంది క్రమం తప్పకుండా రక్తదానం చేస్తే రక్త కొరత సమస్య ఉండదని పేర్కొన్నారు. జీఎంహెచ్ సూపరింటెండెంట్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ,, క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీల్లో రక్తహీనతను ముందుగానే గుర్తించి తగిన ఫాలోఅప్ సేవలు అందించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులు, సిజేరియన్ ప్రసవాల సమయంలో రక్తం అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అనంతరం బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసిన వారికి డీఎంహెచ్ఓ డా. రాంకుమార్, సూపరింటెండెంట్ డా. విజయలక్ష్మి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇప్పటివరకు 49 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సందెల శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్ఓ డా. టి. మదన్‌మోహన్‌రావు, మాతా శిశు సంక్షేమ కార్యక్రమ అధికారి డా. రుబీనా ఆఫ్ రోజ్, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డా. నిఖిల, డా. అనిల్, డా. గీత, డెమో వి. అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్. శ్రీనివాస్, డీపీఓ రుక్మొద్దీన్, డీపీఎంఓ దేవి సింగ్ రవీందర్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు జ్యోతి, శ్రీనివాసరావు, జీఎంహెచ్ మరియు పోచమ్మకుంట ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాయపర్తి మండల వార్డు సభ్యులకు మొదటి విడత శిక్షణా తరగతులు ప్రారంభం




**రాయపర్తి జూన్ 14 ప్రజా జ్యోతి :** ఎంపీడీవో ఎఫ్ఎసి కూచన ప్రకాష్ రాయపర్తి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల సమర్థతను, పాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు 15-06-2026 నుండి 20-06-2026 వరకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను (బ్యాంచ్ - ×) నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా వార్డు సభ్యులకు స్థానిక సంస్థల విధులు, నిధుల వినియోగం, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. మొదటి విడత × శిక్షణకు ఎంపికైన గ్రామాలు పట్టిక నందు చూపబడినవి. పట్టికలో చూపిన 13 గ్రామాల పరిధిలోని మొత్తం 113 మంది వార్డు సభ్యులు అందరూ తప్పనిసరిగా సోమవారం ఉదయం 10 గంటలకు శిక్షణా కేంద్రానికి చేరుకుని, ఈ 5 రోజుల శిక్షణను విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ హాజరై గ్రామ సంక్షేమానికి, అభివృద్ధికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా నిలుద్దాం

- ఒకరి దానం - మరొకరికి ప్రాణం
- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక



**నర్సంపేట జూన్ 14 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మీరిచ్చే రక్తదానం మరొకరి జీవితానికి ప్రాణదానం వంటిదని,18 నుండి 60 సంవత్సరాల మధ్య ఉన్న ఆరోగ్యవంతులు ఎవరైనా రక్తదానం చేయవచ్చని జిల్లా ఏరియా హాస్పిటల్ ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ ప్రియాంక అన్నారు. జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా ఏ ఎస్ ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 29వ సారి నర్సంపేటలోని జిల్లా ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో రక్తదానం చేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో రక్త నిల్వలుతగ్గుతున్న క్రమంలో యువత రక్తదానంలో ముందుండాలన్నారు. మీరు చేసిన రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరికి ప్రాణాధాతలు గానిలుస్తారన్నారు. సంస్థ కార్యదర్శి తంగెళ్ల రవికాంత్,వానరాసీ శ్రీనివాస్ లు,రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లోకన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఆజాద్ యూత్ క్లబ్ బాధ్యులు అబోతు రాజు, పాక ప్రవీణ్, వెంకటాచారి, బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ శ్రీనివాస్, టెక్నీషియన్ వీరన్న, శోభా తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘానికి అండగా ఉంటా

- ఏరుకొండ శ్రీనివాస్ గౌడ్



**హసన్‌పర్తి, జూన్ 14(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం మునిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏరుకొండ శ్రీనివాస్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఆయన శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలతో పాటు ముదిరాజ్ సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మునిపల్లి ముదిరాజ్ సంఘానికి ఎలాంటి సమస్య వచ్చినా తన వంతు సహకారం అందిస్తూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఉచిత రాజయ్య, ఉపాధ్యక్షుడు తోపేల రవీందర్, కార్యదర్శి ఉచిత రవి, కార్యవర్గ సభ్యులు ఉచిత పోశాలు, ఉచిత సమ్మయ్య, ఉచిత బాబు, అలుగు శ్రీధర్, ఉచిత రవి, సంఘ పెద్దలు ఉచిత రవీందర్, ఉచిత కుమారస్వామి, ఉచిత రాము, కాంగ్రెస్ నాయకులు నద్దునూరి కిషన్, బత్తుల రాజేందర్, మట్టేడ చందు, నద్దునూరి పవన్ కళ్యాణ్, కొలిపాక వెంకటేశ్, ఉచిత సదానందం, ఉచిత పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**బచ్చన్నపేట జూన్ 14 ప్రజాజ్యోతి :** బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో ఈరోజు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఘనంగా జరిగింది 1989 90 సంవత్సరానికి గాను 36 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులంతా కొన్నె గ్రామ పాఠశాలలో కలిసి వారి పూర్వజ్ఞాపకాలు పంచుకున్నారు దీనికి సామాజిక సేవా కార్యకర్త కూడా శివకుమార్ గౌడ్ అధ్యక్షత వహించి స్నేహితులందరినీ ఒకే వేదికపై చేర్చి వారి పూర్వజ్ఞాపకాలు పంచుకున్నారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గురువు నేర్పిన పాఠాలు నేర్చుకుని ఈరోజు ఇంత వారం అయ్యామని చిన్న వయసులో చేసిన అల్లర్లు అవన్నీ గుర్తు చేసుకుని మళ్ళీ ఒకసారి బాల్యంలోకి వెళ్లినట్లు ఉందని చెప్పారు వారితో పాటు కొండి ఉప్పల్ రెడ్డి, పాము నాగ రాజు, పాము రామకృష్ణ,మరియు స్నేహితులు పాల్గొన్నారు.

## చేగువేరా స్ఫూర్తితో జెన్

# జీ యువత ఉద్యమాలను నిర్మించాలి

### – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో చే 98 వ జయంతి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్, 14:** ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యాలయంలో చేగువేరా 98వ జయంతి నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు గారు చేగువేరా కు పూల దండ వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ చేగువేరా పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పై పోరాటాలను నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా చేగువేరా చిన్ననాటి నుండి ఆస్తమాతో బాధపడుతూ లాటిన్ అమెరికా దేశాలను కలయతిరిగి స్వతంత్రాన్ని అందించిన మహా నేత చేగువేరా అని కొనియాడారు. అదేవిధంగా చేగువేరా ఎంతో మంది యువతకు ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడిచి ఈ దేశంలో




పెరుగుతున్న నిరుద్యోగానికి వ్యతిరేకంగా జెన్ – జీ లు ఉద్యోగాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించాలి అని అన్నారు. అప్పుడే చేగువేరా ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన వాళ్ళం అవుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చక్రీ, యూనివర్సిటీ అధ్యక్షులు వినీత్, జిల్లా నాయకులు రాజు, సుజిత్, సుశాంత్, రాహుల్, ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నందిపేటలో కత్తిపోట్ల కలకలం

- యువకుడిపై కత్తి,రాడ్లతో ప్రాణాపాయ దాడి
- నిజామాబాద్ ఆసుపత్రికి క్షతగాత్రుడు
- ఐదుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు





**నందిపేట్ ప్రజాజ్యోతి** నందిపేట్ మండల కేంద్రంలో పట్టపగలే దారుణం చోటుచేసుకుంది. ఓ యువకుడిపై కొందరు మారణాయుధాలతో విరుచుకుపడిన ఘటన స్థానికంగా భయాందోళనలు సృష్టించింది. నందిపేట్ గ్రామ రాజ్‌నగర్‌కు చెందిన పెయింటర్ షేక్ నయీం (30)పై ఆదివారం ఉదయం కత్తులు, ఇనుప రాడ్లతో మూక ఉమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దారుణంలో బాధితుడి తల, చేతులు, కడుపు లో తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో ఉన్న క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 వాహనంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ అత్యవసర చికిత్స అందుతోంది. బాధితుడి వదిన వసీమ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. షేక్ తారిఖ్, తాహెర్, సాజిద్, షాహిద్, గాలిబ్ తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై వినయ్ వెల్లడించారు. పాత కక్షల నేపథ్యంలోనే ప్రతీకారంతో ఈ దాడికి పాల్పడినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. దాడికి దారితీసిన అసలు కారణాలు, ఇతర పూర్తి విషయాలు పోలీసుల లోతైన దర్యాప్తులో తెలియాల్సి ఉంది. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.



# మనిషిని మనిషిని కలిపే మానవతా బంధమే రక్తదానం

### – గర్భిణికి సకాలంలో ఏ నెగిటివ్ రక్తం అందజేత – ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 14** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న గౌతమి (28) గర్భిణీకి ఏ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని ఎల్లారెడ్డికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోష్కే నాగరాజు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యువత రక్తదానానికి ముందుకు రావాలని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 12 కోట్ల యూనిట్ల రక్తం ప్రపంచవ్యాప్తంగా రక్తదాతలు అందజేస్తున్నారని,ప్రతిరోజు 3 లక్షల 20వేల యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని సకాలంలో రక్తం దొరకకపోవడంతో ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని,తల సేమియా బాధిత చిన్నారులకు 15 రోజులకు వారి జీవితాంతం అవసరమవుతుందని, వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేరని మానవతా దృక్పథంతో ముందుకు




వచ్చే రక్త దాతలు లేకపోతే ఎంతోమంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు ఎరగాలని అన్నారు. రెడ్ క్రాస్ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)ల సంయుక్త ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు. రక్తదాత గోష్కే నాగరాజుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమయ ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లా పద్మశాలి సర్వసభ్య సమావేశానికి భారీగా తరలివెళ్లిన బాన్సువాడ పద్మశాలీలు

**బాన్సువాడ ఆర్‌సి, జూన్ 14 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం (మనోహరం)కు బాన్సువాడ డివిజన్‌కు చెందిన పద్మశాలి సంఘం సభ్యులు భారీ సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సంఘం బలోపేతం, సభ్యుల ఐక్యత, సామాజిక అభివృద్ధి, పేద విద్యార్థుల విద్యా ప్రోత్సాహం, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం వంటి కీలక అంశాలపై చర్చించారు. సమాజ అభ్యున్నతికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇటీవల జిల్లాలో వివిధ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు మరియు ఇతర పదవుల్లో ఉన్న పద్మశాలి సంఘ సభ్యులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, గూడ శ్రీనివాస్, చందుపట్ల నారాయణ, రామచందర్, నరహరి, బాలకృష్ణ, బాలరాజ్, లక్క శ్రీనివాస్, సుంకి శ్రీను, కౌన్సిలర్లు జంగం రాజు, మహేష్, శ్రీకాంత్, హోటల్ సాయిలు, గంగారం, పండరి, జంగం శ్రీను, అందె రాజు, సాదు సాయిలు, బీంరాజ్, జీవన్, యోగేష్, శ్రీధర్, రమణ, ఆంజనేయులు, గాజుల శ్రీనివాస్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం పద్మశాలి సంఘ సభ్యుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేసే వేదికగా నిలిచిందని పాల్గొన్న సభ్యులు పేర్కొన్నారు.



- ప్రైవేటు విద్యపై ప్రజల మోజు
- పేద, మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్షగా ప్రైవేటు విద్య






# చదువు 'కొనాల్సిందేనా'?

ఎల్ కే జీ నుండే లక్షల్లో డొనేషన్‌లు ఫీజులు ఉన్నత చదువులు చదివించూ' కొనే స్తోమత లేక సామాన్యుడి నేల చూపు చదువు కొనడం తప్పనిసరి

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, జూన్15:** పేద, మధ్య తరగతి కుటుంబాలకు భారంగా మారుతున్న విద్యా వ్యవస్థ ఒకప్పుడు "విద్య హక్కు"గా భావించిన సమాజం, ఇప్పుడు "విద్య ఒక వ్యాపారం"గా మారుతోందనే విమర్శలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. చిన్నారుల ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రతి దశలోనూ భారీ ఫీజులు, డొనేషన్లు, అదనపు ఖర్చులు తల్లిదండ్రులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయి. "చదువు కొనాల్సిందేనా?" అనే ప్రశ్న ఇప్పుడు సామాన్య కుటుంబాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు అడ్మిషన్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాంలు, ట్రాన్స్‌పోర్ట్, హాస్టల్ ఫీజులు, ప్రత్యేక కోచింగ్‌ల పేరుతో అదనపు భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అప్పులు చేసి అయినా చదివించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు చెబుతున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ప్రొఫెషనల్ కోర్సుల ఫీజులు సాధారణ కుటుంబాలకు అందనంత ఎత్తుకు చేరుకున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లు పరిమితంగా ఉండటంతో చాలామంది ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే అక్కడి ఫీజులు చూసి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని విద్యావేత్తలు అంటున్నారు. ప్రతిభ ఉన్నా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎంతోమంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని పేర్కొంటున్నారు. ప్రభుత్వం నాణ్యమైన ఉచిత విద్యను మరింత బలోపేతం చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. "విద్య అమ్మకపు వస్తువా..? లేక ప్రతి ఒక్కరికీ అందాల్సిన హక్కా..?" అనే ప్రశ్నకు సమాధానం కోసం సమాజం ఎదురుచూస్తోంది.

# భీమ్‌గల్ అభివృద్ధిపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

- మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం మూడు నెలల్లో 100 పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రారంభిస్తానని చెప్పి ఇప్పటికి నాలుగు నెలలైె మాట తప్పిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- వంద పడకల ఆసుపత్రిని నెల రోజుల్లోగా ప్రారంభించకుంటే మహేష్ కుమార్ గౌడ్ ను, కాంగ్రెస్ నాయకులను భీమ్‌గల్ ప్రజలు తిరగనియ్యరు
- రెండున్నర ఏండ్లయినా పూర్తికాని మిగిలిన 25% ఆసుపత్రి పనులు.. బీఆర్ఎస్ హయాంలోనే 75% ఆసుపత్రి పనులు పూర్తి.
- రాష్ట్ర ప్రజలను అనేక హామీలతో మభ్యపెట్టి ఓట్లు దండుకొని మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలోనే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్
- భీమ్‌గల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బస్ డిపోలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం..మూలనపడ్డ అభివృద్ధి పనులు
- బడా భీమ్‌గల్ బ్రిడ్జి కొట్టుకుపోయి ఏడాది దాటినా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- కేటీఆర్ మంజూరు చేసిన రూ. 11.5 కోట్ల సీసీ రోడ్ల పనుల పూర్తి పై కాంగ్రెస్ కాలయాపన
- గెలిచినా ఓడినా ప్రజల పక్షానే బి ర్ యస్
- మిగిలిన పనులు పూర్తి చేయకుంటే ప్రజల తో కలిసి పోరాటం తప్పదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**ప్రజాజ్యోతి, బీమ్గల్ జూన్ 14** భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై చేపట్టిన, ప్రస్తుతం అర్ధాంతరంగా నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులపై బాల్కొండ శాసనసభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమ్‌గల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించి గత దీ=ా ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరై 75 శాతం పనులు పూర్తి చేయగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర ఏండ్ల నుండి 25 శాతం పనులు కుడా చేయకుండా ఆగిపోయిన 100 పడకల హాస్పిటల్, ఇంటిగ్రెటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు మరియు మున్సిపల్ ఎలక్షన్ ల ముందర ఓట్లకోసం కాంగ్రెస్ ప్రభుత్వం భీంగల్ మున్సిపాలిటీ లో కంకర పోసి వదిలేసిన రోడ్లను, కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురి బస్ డిపోను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం భీంగల్ రాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని, కాంగ్రెస్ నాయకుల అబద్ధపు హామీలను ఆయన తీవ్రస్థాయిలో ఎండగట్టారు. భీమ్‌గల్ మరియు చుట్టుపక్కల మండలాల పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం స్థానికంగానే అందాలనే సంకల్పంతో, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావులను ఒప్పించి రూ. 35 కోట్లతో 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించానని ఎమ్మెల్యే వేముల గుర్తుచేశారు. ఇందులో రూ. 22 కోట్లు బిల్డింగ్ నిర్మాణానికి, రూ. 5 కోట్లు వైద్య పరికరాల కొనుగోలుకు, రూ. 8 కోట్లు పన్నుల నిమిత్తం కేటాయించడం జరిగిందన్నారు. కేవలం ఏడాది కాలంలోనే తాము అధికారంలో ఉండగా 16 కోట్లతో 75 శాతం బిల్డింగ్ పనులను పూర్తి చేసి, కాంట్రాక్టర్‌కు రూ. 13 కోట్ల బిల్లులు కూడా ఇప్పించామని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలసందర్భంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ భీమ్‌గల్ ప్రజలను మభ్యపెడుతూ.. తమను గెలిపిస్తే మూడు నెలల్లో రూ. 5 కోట్లు ఇప్పించి ఆసుపత్రిని తెరిపిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారని ధ్వజమెత్తారు. ఫిబ్రవరి 14న ఎన్నికల ఫలితాలు వచ్చి ఇప్పటికే నాలుగు నెలలు కావచ్చినా (జూన్ 14) మిగిలిన 25 శాతం పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగే మహేష్ కుమార్ గౌడ్ కూడా మాట తప్పారని విమర్శించారు. కాబట్టి ఇప్పటికైనా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేయడానికి జూలై 14 వరకు మరో నెల రోజులు గడువు ఇస్తున్నామని, ఆలోగా ఆసుపత్రిని ప్రారంభించకుంటే భీంగల్ లో మహేష్ కుమార్ గౌడ్‌ను,కాంగ్రెస్ నాయకులను ప్రజలు తిరగనివ్వరని నిలాదీస్తారని, అడ్డుకుంటారని హెచ్చరించారు. భీమ్‌గల్ పట్టణం లో పాత తహసీల్దార్ ఆఫీస్ స్థలంలో రూ. 3 కోట్లతో 108 దుకాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని గత (బి ర్ యస్) ప్రభుత్వంలోనే ప్రారంభించామని, తమ హయాంలోనే రూ. 2 కోట్ల పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీకి శాశ్వత ఆదాయం వచ్చేలా అదే ప్రాంగణంలో మెయిన్ రోడ్డుపై మరో రూ. 3 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి, మొత్తంగా రూ. 7 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు రావాల్సిన రూ. 90 లక్షల బిల్లులు చెల్లించకపోవడంతో రెండున్నర సంవత్సరాలుగా పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ గారి సహకారంతో రూ. 2.10 కోట్లతో మూతపడ్డ భీమ్‌గల్ బస్ డిపోను ఆధునీకరించి,తాము అధికారంలో ఉన్నప్పుడు ఆరు నెలల పాటు విజయవంతంగా నడిపించామని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో బస్ డిపోను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, నేటికి ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో తాము భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలో మిగిలిపోయిన సీసీ రోడ్ల కోసం రూ. 10 కోట్లు, ఫంక్షన్ హాల్ కోసం రూ. 1.5 కోట్లు మొత్తంగా రూ. 11.5 కోట్లు మంజూరు చేయించామని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మంత్రి సీతక్క చేత హడావుడిగా కొబ్బరికాయలు కొట్టించి, కంకర పోయించిన కాంగ్రెస్ నాయకులు,ఆరు నెలలవుతున్నా ఆ రోడ్లను పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. బడా భీమ్‌గల్ బ్రిడ్జి, రోడ్డు వరదలకు కొట్టుకుపోయి ఏడాది దాటుతున్నా కనీస మరమ్మతులు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేసిన బడ్జెట్ నిధులు అందుబాటులోఉన్నప్పటికీ..మిగిలిన 25 శాతం పనులను కుడా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు."ఓడినా గెలిచినా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుంది, ప్రజల కోసమే పోరాడుతుంది" అని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ఈ క్రింది డిమాండ్లు చేసారు. జూలై 14 లోగా 100 పడకల ఆసుపత్రి పనులను పూర్తి చేసి ప్రారంభించాలి. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పెండింగ్ బిల్లులు చెల్లించి పనులను నెలరోజుల్లోగా పునఃప్రారంభించాలి. భీమ్‌గల్ బస్ డిపోలో బస్సుల కేటాయింపు, కంట్రోలర్ వ్యవస్థను ఏర్పాటు చేసి నెలరోజుల్లోగా యథా విధంగా పూర్తి స్థాయిలో నడపాలని డిమాండ్ చేసారు. 11.50 కోట్లతో తాము మంజూరు చేసిన అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజి పనులను నెలరోజుల్లోగా పూర్తి చేయాలి. బడా భీమ్‌గల్ బ్రిడ్జి మరమ్మతు పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయాలి. ఈ డిమాండ్లను నెల రోజుల్లోగా పరిష్కరించకుంటే, భీమ్‌గల్ పట్టణ మరియు మండల ప్రజల పక్షాన బీఆర్ఎస్ శ్రేణులను, ప్రజాసంఘాలను కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉధృతమైన నిరసన కార్యక్రమాలు, ప్రజాపోరాటాలు చేపడతామని, ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీస్తామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.

## గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి

# పెంపొందించేందుకు క్రికెట్ కిట్ల పంపిణీ

**రుద్రూర్, జూన్ 14(ప్రజాజ్యోతి):** కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రుద్రూర్ మండలంలోని పలు గ్రామాల యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. రుద్రూర్, అంబం, రాణంపల్లి, అక్బర్‌నగర్ గ్రామాలకు చెందిన యువకులకు క్రికెట్ కిట్లను అందజేసి క్రీడలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ట్రస్ట్ తరఫున క్రికెట్ కిట్లను అందజేశారు. క్రీడా సామగ్రి అందుకోవడం పట్ల యువకులు హర్షం వ్యక్తం చేస్తూ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం సభ్యులు ముదునూరి కృష్ణంరాజు, కటిక రామరాజు,నాగారం చిన్న సాయిలు,బేగరి వినోద్ కుమార్, ఆలపాటి హరికృష్ణ,ప్రశాంత్ గౌడ్, ఏముల గజేందర్,పార్వతి మురళి,వడ్ల సాయినాథ్, బోజిగొండ అనిల్,చుండూరి రవితేజ,కుర్లెపు గంగాధర్,రేపల్లి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి




**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి జూన్ 14:** డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి సీఎంసీ వద్ద తెల్లవారుజామున ఒకటి గంటల ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. 44వ జాతీయ రహదారిపై బైక్ కారును వెనుకనుంచి ఢీకొనడంతో బైక్ అదుపు తప్పి పడిపోగా మృతి చెందారు.. ఈ ప్రమాదం సుద్దపల్లి నుండి నిజామాబాద్ వెళు ఒడగా చోటుచేసుకుంది.. రామ్ ధనుష్ చనిపోగా,తేజ చికిత్స పొందుతూన్నాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణకు కాబోయే సీఎం కవిత



**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 14 :**
మండల కేంద్రంలో చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వాన్ని బలపరుస్తూ ఆదివారం కొల్చారం మండలం కేంద్రంలో టిఆర్ఎస్ జండా ఎగరవేసి జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణకు కాబోయే సీఎం కవితక్క అంటూ చలం గారి అపర్ణ తెలుపుతూ జై టిఆర్ఎస్ జై కవితక్క అంటూ నినాదాలు చేశారు. టీఆర్ఎస్ జెండా పండుగ ఘనంగా జరుపుకున్నారు. మొదటగా కొల్చారం మండలం కేంద్రంలోని రహదారి ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాంచజన్య' సూత్రాలను ప్రతి గడపకూ చేరవేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్య వైద్య వ్యవసాయం ఉపాధి తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి జరగాలి అంటే టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి కవితక్కతోనే సాధ్యమని తెలంగాణలో చదివే నిరుపేద విద్యార్థులకు ఉపాధి విద్య వైద్యం ఆమెతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జి చంద్రశేఖర్, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జులు బట్టి అజయ్ ,రమేష్ గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గణేష్ కుమార్, మెదక్ టౌన్ ఇంచార్జ్ నందకిషోర్,టిఆర్ఎస్ నాయకులు అశోక్, ఈ .రమేష్ ,లలిత యాదవ్, శశిధర్ , స్రవంతి వెంకటేష్, స్వర్ణ, ప్రశాంత్,పద్మజ ఆంజనేయులు, గీతా సింధు, పార్వతి,రాజేశ్వరి,శ్రావంతి, టీ ఆర్ ఎస్ నాయకులు అశోక్,కేవల్ నంద కిషోర్,రమేష్ తదితరులు ఉన్నారు.

- చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో
- జెండా పండుగ
అమరుల త్యాగాలను గుర్తించాలి

# దక్షిణాదిలో కాంగ్రెస్ జైత్రయాత్రకు నాంది

- దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు కొత్త ఊపు తెచ్చే నాయకుడు డీకే
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి
- నూతన ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 14:**
కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి కొత్త శక్తినిస్తున్న ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు.దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ జైత్రయాత్రకు నాంది పలుకుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల కర్ణాటక సీఎంగా బాధ్యతలు చేపట్టిన డీకే శివ కుమార్ ను ఆదివారం బెంగుళూరు లో డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.అనంతరం శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో డీకే శివకుమార్ పాత్ర కీలకమన్నారు.కాంగ్రెస్ పార్టీకి సంక్షోభ సమయంలో అండగా నిలిచి, కర్ణాటకలో పార్టీని విజయపథంలో నడిపించిన డీకే శివకుమార్ నాయకత్వం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులకు స్ఫూర్తిగా నిలుస్తోందని డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేసే నాయక త్వమే కాంగ్రెస్ బలమని ఆయన అభిప్రాయపడ్డారు.బీజేపీ వైఫల్యాలపై ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు.దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సమస్యలు, ప్రజాస్వామ్య వ్యవస్థల బలహీనత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ-కర్ణాటక కాంగ్రెస్ సమన్వయానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. దక్షిణ భారత రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం, ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలపై సీఎం తో చర్చించినట్లు శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సీఎం డీకే శివకుమార్ నాయకత్వంలో కర్ణాటకలో కాంగ్రెస్ సాధించిన విజయాలు దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా దేశ రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించే వ్యూహాలు, బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

### కౌడిపల్లిలో ఘనంగా

# తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) జెండా ఆవిష్కరణ





**కౌడిపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి):**
కౌడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన (టిఆర్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా ఇన్‌చార్జి చంద్రశేఖర్, నర్సాపూర్ తాలూకా ఇన్‌చార్జి గణేష్, రాష్ట్ర నాయకురాలు చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలం గారి అపర్ణ నేతృత్వంలో జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలను చేతబట్టి నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ అధినేత కవితక్క ఆదేశాల మేరకు మే 25 నుంచి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా జెండా పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణలో సామాజిక న్యాయం సాధన, రైతు సంక్షేమం, కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నాయకురాలు చలం గారి అపర్ణ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని, తెలంగాణ అభివృద్ధి కోసం కవితక్క నాయకత్వంలో పార్టీ ముందుకు సాగుతోందని అన్నారు. కవితక్కను ముఖ్యమంత్రిగా చూడడమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్ ఇన్‌చార్జి గణేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నర్సాపూర్ ప్రాంతంలో టిఆర్ఎస్ బలోపేతం అవుతుందని, ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర మహిళా నాయకురాళ్లు లలిత, అనిత యాదవ్, స్రవంతి, స్వర్ణ మాట్లాడుతూ సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఉచిత విద్యా-వైద్య సేవల అమలు కవితక్క నాయకత్వంలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కవితక్క ముఖ్యమంత్రి కావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు, కార్యకర్తలు జెండా వద్ద నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిత యాదవ్, స్రవంతి, రమేష్, స్వర్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### హత్యనా?.. ఆత్మహత్యనా?

# నీలగిరి వనంలో అనుమానాస్పద మృతి

- కులస్తుడిపైనే మృతుడి భార్యకు అనుమానం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామానికి చెందిన పారట్ల కుమార్ (30) నీలగిరి వనంలో శవమై తేలడం స్థానికంగా కలకలం రేపింది. మృతుడి భార్య భూలక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. శనివారం రాత్రి మలవిసర్జనకు వెళ్తానని చెప్పి బయటకు వెళ్లిన కుమార్ తిరిగి ఇంటికి రాలేదు. ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని నీలగిరి వనంలో చున్నీతో చిన్నపాటి చెట్టుకు ఉరివేసుకొని విగతజీవిగా కనిపించాడు. తన భర్త మరణం వెనుక బంధువు (కులస్తుడు) అయిన పారట్ల ఆంజనేయులు హస్తం ఉండవచ్చని, అతనిపై తనకు అనుమానం ఉందని భార్య భూలక్ష్మి నర్సాపూర్ పోలీసులను ఆశ్రయించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు వెల్లడించారు.

# భక్తుల కొంగుబంగారం శ్రీ నల్ల పోచమ్మ తల్లి

- నల్ల పోచమ్మను దర్శించుకున్న భక్తులు
- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 14**
కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఇంచార్జ్ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో కుళ్లిన గుడ్లు పంపిణీ



**అల్లాదుర్గం జూన్ 14 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం.. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సంకల్పంతో పనిచేస్తుంటే పలువురు మధ్య దళారులు ఈ వ్యవస్థను చిన్న భిన్నం చేస్తున్నారు. అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ గర్భిణీకి కూలిపోయిన కోడిగుడ్లను పంపిణీ చేసిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. అంగన్వాడి సెంటర్లో గర్భిణీకి పంపిణీ చేసిన కోడిగుడ్లు కుళ్లిపోయి నల్లగా మరి, దుర్వాసన రావడంతో ఈ విషయమై లబ్ధిదారులు అంగన్వాడి టీచర్ ను ప్రశ్నించారు.,మరల ఇలా జరగదని సమాధానం చెబుతున్నారని వాపోయారు. అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసే గుడ్ల నాణ్యత పై సంబంధిత పర్యవేక్షణ అధికారుల క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించవలసి ఉన్నప్పటికీ అలాంటి చర్యలు కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి గుడ్లను పంపిణీ చేయడం వల్ల చిన్నారులకు, గర్భిణులకు తీవ్ర అనారోగ్య సమస్యలు రావడం ఖాయమని జిల్లా ఉన్నతకు అధికారులు స్పందించి కుళ్లిపోయిన కోడిగుడ్లను పంపిణీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

### మల్లన్నను దర్శించుకున్న

# జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**కొమురవెల్లి, జూన్ 14 (ప్రజా జ్యోతి):-**
కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని సిద్దిపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన అదనపు కలెక్టర్‌కు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఆలయ పర్యవేక్షకులు నిల శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



### డీఎన్‌టీఎఫ్ఎన్‌టీ జాబితాలో పూసల

# కులం చేర్పు చారిత్రాత్మక నిర్ణయం

- దశాబ్దాల సామాజిక గుర్తింపు పోరాటానికి ఫలితం దక్కింది
- రాష్ట్ర ప్రభుత్వానికి పూసల సంఘం కృతజ్ఞతలు
- సిద్ధిపేట జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ముదరకోళ్ల యాదగిరి

**దౌల్తాబాద్ జూన్ 14( ప్రజా జ్యోతి )**
తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతుల సంక్షేమం, సామాజిక న్యాయం దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా పూసల కులాన్ని డీఎన్‌టీఎఫ్ఎన్‌టీ (డీనోటిఫైడ్ అండ్ నోమాడిక్ ట్రైబ్స్) జాబితాలో చేర్చడం పట్ల సిద్దిపేట జిల్లా పూసల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ముదరకోళ్ల యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా సామాజిక గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న పూసల వర్గ ప్రజలకు ఈ నిర్ణయం ఒక చారిత్రాత్మక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూసల కులానికి ప్రత్యేక గుర్తింపు కల్పించాలనే డిమాండ్ చాలా కాలంగా కొనసాగుతోందన్నారు. సమాజంలోని వెనుకబడిన, సంచార జీవనం సాగించే అనేక కుటుంబాలు తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాయని చెప్పారు. ప్రభుత్వ రికార్డుల్లో సరైన గుర్తింపు లేకపోవడం వల్ల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అనేక అవకాశాలను కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఇలాంటి నేపథ్యంలో పూసల కులాన్ని డీఎన్‌టీఎఫ్ఎన్‌టీ జాబితాలో చేర్చడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందే అవకాశం ఏర్పడిందన్నారు. ఈ నిర్ణయం వల్ల పూసల వర్గానికి చెందిన యువతకు విద్యా రంగంలో ప్రోత్సాహం, ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి పథకాల ప్రయోజనాలు, సామాజిక భద్రతా కార్యక్రమాల అమలు మరింత సులభతరం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పూసల కుల ప్రజల సమస్యలను గుర్తించి, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయ స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పూసల సంఘాలు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చేసిన కృషికి ఇది ఫలితమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో డీఎన్‌టీఎఫ్ఎన్‌టీ జాబితాలో చేర్చబడిన పూసల వర్గ ప్రజలకు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పూసల కులానికి చెందిన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం పూసల సమాజంలో కొత్త ఆశలు నింపిందని, వారి అభివృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.



# భారత సైన్యంలో చేరడం గర్వకారణం



**సిద్ధిపేట, జూన్ 14, (ప్రజాజ్యోతి):**
యువత దేశ సేవకు అంకితమై భారత సైన్యంలో చేరడం గర్వకారణమని నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు.సిద్దిపేటలోని విపంచి కళా నిలయంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో భారత ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన యువతకు ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగ రాజేశ్వర్ రెడ్డి, దేశ రక్షణ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమైన యువతను అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠోర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణతో యువత సాధించిన ఈ విజయం జిల్లాకే గర్వకారణమన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన యువకులు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. దేశభక్తి, సేవా భావం, నిబద్ధతతో విధులు నిర్వహించి దేశ ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు.యువతకు ఆర్మీ, పారామిలిటరీ తదితర రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తే గ్రామీణ యువతకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.అనంతరం ఆర్మీలో ఎంపికైన అభ్యర్థులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తూ, యువత మరింత ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆర్మీలో ఎంపికైన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య కోసం ఏబీవీపీ నిరంతరం పనిచేస్తోంది

**సిద్ధిపేట, జూన్ 14 ,(ప్రజాజ్యోతి):**
విద్యార్థి సమస్యల పరిష్కారం, నాణ్యమైన విద్య కోసం ఏబీవీపీ నిరంతరం పనిచేస్తోందని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డా. రావుల కృష్ణ అన్నారు. ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక దీక్ష పరివార్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డా. రావుల కృష్ణ ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం, నాణ్యమైన విద్య కోసం ఏబీవీపీ నిరంతరం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా 10 లక్షల సభ్యత్వాల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, ప్రతి విద్యార్థిని సభ్యత్వ ఉద్యమంలో భాగస్వామిని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ విభాగ్ సంఘటన మంత్రి లక్ష్మణ్, సావుల ఆదిత్య, ఫణిందర్, పవన్, మృదులయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నూతన పోలీస్ స్టేషన్లో ఏర్పాటుకు స్థల పరిశీలన

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు
- పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి అనువైన స్థలాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశం

పెద్దపల్లి, ప్రతినిధి జూన్-14 ప్రజా జ్యోతి;
జిల్లాలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదించిన స్థలాలను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదివారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి ఎలిగేడు మండలంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్‌కు ప్రతిపాదించిన స్థలాన్ని,





పెద్దకల్వల లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ లోని మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లి లోని బంధంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న రూరల్ పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి అనువైన స్థలాల ఎంపికపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రం లోపు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, పోలీస్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి భవిష్యత్ తరాలకు పచ్చని కానుక ఇవ్వండి

## చల్మెడ లక్ష్మీ నరసింహారావు

మేడిపల్లి, జూన్ 14 ప్రజా జ్యోతి
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆదివారం మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా దాదాపు 200 మొక్కలను ఆయన



చేతుల మీదుగా బిఆర్ఎస్ యూత్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు గోపి, కమల్ గౌడ్ ను ఆయన అభినందించారు. వారి వెంటబిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మహిళ నాయకురాలు పావని గౌడ్ మాట్లాడుతూ ధర్మాన్ని ఏ విధంగా కపాడిన వారు గొప్ప వాళ్ళు అవుతారో మొక్కలను కూడా నాటి వాటిని రక్షించిన వారు కూడా గొప్పవాళ్ళు అవుతారని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుమలత -రంజిత్, అజిత్ రావు, మకిలి దాసు, గంగారెడ్డి, మేడిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ రెడ్డి, నాయకులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి, అదే లక్ష్మి రాజ్యం, బన్న రాజేందర్, కో-ఆప్షన్ సభ్యులు హైమద్, మహిళా నాయకులు స్రవంతి, ఉమ్మడి మేడిపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను వదిలి చేతులు కలుపు మొలంగూర్ లో స్వచ్ఛత సేవ స్వచ్ఛభారత్.

శంకరపట్నం:జూన్ 14 (ప్రజా జ్యోతి)
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ భాగంగా హైస్కూల్లో గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి స్ఫూర్తితో మనబడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా,




మొలంగూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలలో ఈరోజు స్వచ్ఛ పాఠశాల – స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కేంద్రమంత్రి బండి సంజయ్ గ గారి పిలుపు మేరకు పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం జరిగింది. పరిశుభ్రమైన పాఠశాలలు, ఆరోగ్య వంతమైన విద్యార్థుల నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు దండు కొమురయ్య బోడ తిరుపతిరెడ్డి దాసరపు రాజేందర్ పొద్దుటూరి వెంకటరెడ్డి తుమ్మరాజు పాల్గొన్నారు.

# స్వగ్రామానికి చేరిన సయ్యద్ సలీం మృతదేహం

## - బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రూ.20 వేల తక్షణ ఆర్థిక సాయం

కొడిమ్యాల, జూన్ 14, (ప్రజాజ్యోతి): దుబాయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన సయ్యద్ సలీం మృతదేహం ఆదివారం స్వగ్రామానికి చేరుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సలీం మృతదేహాన్ని స్వదేశానికి త్వరగా తీసుకురావడంలో ఎమ్మెల్యే మేడిపల్లి వేగవంతం చేశారు. దీంతో తక్కువ సమయంలోనే మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడం సాధ్యమైంది. మృతదేహం త్వరగా స్వగ్రామానికి చేరేలా ఎమ్మెల్యే చేసిన కృషికి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ





గ్రామస్థుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంత్యక్రియలకు హాజరై,బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.20 వేల సత్యం ప్రత్యేక చొరవ చూపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్వయంగా దుబాయ్‌కు వెళ్లి అక్కడి అధికారులతో పాటు భారత రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసి అవసరమైన ప్రక్రియను సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,
గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సయ్యద్ సలీంకు తుది వీడ్కోలు పలికారు.

# విభిన్న ప్రయత్నం, వినూత్న బోధన , ఆ గురువు ప్రత్యేకం,

## ఒకవైపు పాఠాలు బోధిస్తూనే, ప్రత్యేకంగా నవోదయ శిక్షణ, హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లి తండ్రులు,విద్యాభిమానులు,

ఎండపల్లి, జూన్ 14, ప్రజా జ్యోతి
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లోఎస్‌జీటీగా పనిచేస్తున్న కే ,కృష్ణారెడ్డి తరగతి గదిలో విభిన్నంగా ప్రయత్నిస్తూ వినూత్న బోధనా పద్ధతులు పాటిస్తూ, తల్లి తండ్రుల అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. పాఠశాలకు వచ్చామా వెళ్ళామా అని కాకుండా విభిన్న ప్రయత్నం చేస్తూ వినూత్న బోధనా పద్ధతులు అవలంబిస్తూ విద్యార్థుల మనసుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు,ప్రధానంగా పాఠశాల భౌగోళిక అభివృద్ధిలో భాగంగా,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో, ఉపాధ్యాయ బృందం సహకారంతో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధిపై చర్చిస్తుంటారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని నిత్యం పర్యవేక్షిస్తారు. పిల్లలు నిరంతరం
పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులతో , అదనంగా తరగతి గదిలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు నవోదయ ప్రవేశం కోసం కూడా ఎంతోమంది విద్యార్థులు ఆసక్తి కనబరిస్తే వారికోసం నిరంతరం తపిస్తూ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. ఎంతోమంది విద్యార్థులకు ఉచితంగా నవోదయ శిక్షణ అందించారు, తద్వారా ఖాళీ సమయంలో కూడా తన కుటుంబ సభ్యులుగా, బావించి విద్యార్థుల కోసం ప్రత్యేక బోధన చేస్తూ, కోచింగ్ లకు వెళ్లలేని ఎంతోమంది పేద తల్లిదండ్రులకు ,అండగా



నిలుస్తున్నారు, అంతర్జాల సమూహాల ద్వారా రోజూ విద్యార్థుల నైపుణ్యాన్ని పర్యవేక్షిస్తారు. బడి పాఠాలు చెబుతూనే, వినూత్న బోధనా పద్ధతుల ద్వార ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న ఉపాధ్యాయులు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.
వీరు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థుల జీవితాలను తీర్చిద్దడంలో, వారి ప్రత్యేక ప్రతిభను వెలికితీయడంలో ఎంతో కృషి చేస్తున్నారు.ఉపాధ్యాయులు తమ బోధనలో ప్రత్యేకతను సాధిస్తు,సంక్లిష్టమైన పాఠాలను సులభతరం చేయడానికి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు,విద్యార్థులకు కేవలం అకాడెమిక్ సబ్జెక్టులే కాకుండా, నైతిక విలువలు, పర్యావరణ స్పృహ, జీవిత నైపుణ్యాలను నేర్పుతున్నారు.
ఇటీవల ప్రభుత్వం ఆ ఉపాధ్యాయునికి రాష్ట్రస్థాయి ప్రశంసా పత్రం తో సత్కరించడం మన అందరికీ గర్వకారణం ఇలాంటి ఉపాధ్యాయులు కేవలం ఉద్యోగం కోసం కాకుండా, అంకితభావంతో పనిచేసి భావితరాలకు నిజమైన మార్గదర్శకులుగా నిలుస్తున్నారు

# తెలంగాణ ఉద్యాన రంగం పై ప్రభుత్వం ఉదాసీనత

చొప్పదండి, జూన్ 14 (ప్రజాజ్యోతి):
5 కోట్ల జనాభా ఉన్న మన రాష్ట్రంలో పండించే ఉద్యాన పంటలు, ముఖ్యంగా కూరగాయలు, రాష్ట్ర అవసరాలకు కూడా సరిపోవడం లేదు. ఫలితంగా ఇతర రాష్ట్రాల నుండి పెద్ద మొత్తంలో దిగుమతులు జరుగుతున్నాయి.
రైతు నిజమైన ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ఉద్యాన పంటల అభివృద్ధి అత్యంత కీలకం. అధిక ఆదాయం సాధించే అవకాశాలు ఈ రంగంలో ఉన్నప్పటికీ, రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహించడానికి, వారికి నిరంతర సాంకేతిక శిక్షణ, పర్యవేక్షణ చేయడానికి అవసరమైన వ్యవస్థ రాష్ట్రంలో బలంగా లేకపోవడం ప్రధాన సమస్య. ఈ కారణంగానే చాలా మంది రైతులు ఉద్యాన రంగంలోకి ముందుకు రావడంలో వెనుకంజ వేస్తున్నారు.
తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక రాష్ట్రంలో ఉద్యాన శాఖను పట్టించుకున్న నాథుడే లేడు.రాష్ట్ర విభజన హామీలలో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వర్సిటీ ఏర్పాటు చేశారు. దీని పరిధిలో నాలుగు డిగ్రీ కాలేజీలు, మూడు డిప్లొమా కాలేజీలు ఉన్నాయి. అయినప్పటికీ ఆ నిపుణులైన విద్యార్థుల జీవితాలు ఎటు పయనమవుతున్నాయో ఎవరికీ తెలియదు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు కూడా ఉద్యాన శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ఒక్కటంటే ఒక్క పోస్టు పుట్టకపోగా, చాలా జిల్లాలలో కేడర్ స్ట్రెంత్ లేక ఇప్పటికీ పోస్టులే లేవు,ఇది అత్యంత విచారకరం.
నిజాలు మాట్లాడుకుంటే ప్రస్తుతం రాష్ట్ర ఉద్యాన శాఖలో కేవలం 153 మంది ఉద్యాన అధికారులు మాత్రమే ఉన్నారు. అందులో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు సుమారు 90 మంది మాత్రమే. ఒక్కో అధికారికి కనీసం 4 నుండి 10 మండలాల పరిధిలో ఉద్యోగం చెయ్యాల్సిన పరిస్థితి. ఒక ముఖ్యమైన వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో ఇంత తక్కువ సంఖ్యలో ఉద్యాన అధికారులు ఉండటం ఆందోళనకరం. మన పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ చాలా బలహీన స్థితిలో ఉంది. ఈ పరిమిత సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా భారీ మార్పులు తీసుకురావడం అసాధ్యం. అందుకే ఉద్యాన శాఖను సాంకేతిక నిపుణులైన ఉద్యాన విద్యార్థులు, యువ అధికారులతో బలోపేతం చేయాలి.
రైతులకు మార్కెట్ ఆధారిత పంటల ప్రణాళిక అమలు చేయాలి. పండ్ల తోటలు, పూల సాగు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాల క్లస్టర్లను ప్రాంతాల అవసరాల మేరకు అభివృద్ధి చేయాలి.క్రాప్ ప్లానింగ్ అమలు చేసే రైతులకు "రైతు భరోసా" తరహాలో ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఉద్యాన రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం చేయాలి.ఉద్యాన ఉత్పత్తుల సేకరణ, నిల్వ, సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించాలి.పంటల నిల్వ , రవాణా నష్టాలను తగ్గించే కోల్డ్ చైన్, లాజిస్టిక్ సిస్టమ్ అభివృద్ధి చేయాలి. దీని ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.ఉద్యాన ఉత్పత్తులను నగరాలకు ఎగుమతుల కోసం రవాణా సబ్సిడీలు ఇవ్వాలి. ఎగుమతులకు అనుకూలమైన ప్రత్యేక జోన్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలి. గత 5–10 సంవత్సరాల ధరలను పరిగణనలోకి తీసుకుని పండ్లు, కూరగాయలకు కనీస మద్దతు ధర లేదా ధర హామీ వ్యవస్థ తీసుకురావాలి.పంట బీమా విధానంలో ఉద్యాన పంటలకు ప్రత్యేక రక్షణ కల్పించాలి.యువత ఉద్యాన రంగంలోకి రావడానికి స్టార్టప్ ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కనీసం రెండేళ్ల ఒప్పంద సాగుకు మద్దతు కల్పించాలి. చదువుకున్న యువత ఈ రంగంలోకి వస్తే భారీ మార్పులు సాధ్యమవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాసెసింగ్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను పెంచాలి. సేంద్రియ సాగును



అభివృద్ధికి ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.ఇవన్నీ అమలు కావాలంటే రాష్ట్ర ఉద్యాన శాఖ పటిష్టత అత్యంత ముఖ్యమైన అంశం.రాష్ట్ర రైతు ఆదాయాన్ని మార్చగలిగే ఉద్యాన శాఖే, అధికారుల సంఖ్య పరంగా అత్యంత బలహీన స్థితిలో ఉండటం నిజంగా విస్మయకరం.ఉద్యాన అధికారులను నియమించకుండా రాష్ట్రంలో ఉద్యాన రంగం అభివృద్ధి చెందే అవకాశం లేదు. రైతు దిశ–దశ మారాలంటే ఉద్యానశాఖను పునర్వ్యవస్థీకరించి బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.రాష్ట్ర పెద్దలు, ప్రజాప్రతినిధులు,రైతు సంఘాల నాయకులు ఉద్యాన రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది.

# వేములవాడ పట్టణంలో పట్టణ ఇందిరమ్మ కమిటీ సమావేశం

## ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,జూన్,14:ప్రజాజ్యోతి.
కేటీఆర్ పై వేములవాడ ఎమ్మెల్యే, విప్ అది శ్రీనివాస్ ఫైర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటు పడుతుంది ఫస్ట్ హాఫ్ లో ఫెయిల్ అయ్యింది ప్రతిక్ష బిఆర్ఎస్ కావాలని కేటీఆర్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు పది సంవత్సరాలలో కేసీఆర్ ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది ప్రజలు అందుకే కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు ప్రజా ప్రభుత్వంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన రీతిలో ఇప్పటికే బుద్ధి చెప్పారు మొదటి ఆఫ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం బ్రహ్మాండంగా సక్సెస్ అయ్యింది ప్రతిపక్షాలు పూర్తిగా విఫలం చెందాయి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ కమిటి సభ్యులు ఇందిరమ్మ



ఇళ్లు అందజేయాలి గత హాయంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని మోసం చేశారు బీజేపీ బిఆర్ఎస్ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి ప్రజా ప్రభుత్వం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్గా నిలుస్తుంది కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసున్న పథకాలే దానికి నిదర్శనం

# ఆకస్మికంగా మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన బెంద్రం.తిరుపతి రెడ్డి

ఇల్లంతకుంట జూన్ 14(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాకా-తాల్లళ్ళ పల్లి గ్రామంలో గన్నెరువరం.ఎంకవ్వ అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి , గాలిపెల్లి గ్రామంలో దున్నపోతుల.రాములు ఆకస్మికంగా చనిపోగా జవహరిపేట గ్రామంలో జెట్టి.లచ్చినర్సవ్వ అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కె జి





లబియ్యం బస్తాలు బి టి అర్ ఫౌండేషన్ ద్వారా సహాయాలు అందజేసిన బెంద్రం.తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి గత పదిసంవత్సరాలుగా మండలంలోని కడుబిదల ఇంటియజమని ఎవరు మరణించిన తన సేవాసంస్త ద్వారా ఆ కుటుంబాలను సమాచారం అందిన వెంటనే తన వంతు సహాయంగా చిరు సహాయం అందిస్తున్నాని ఈ సహాయం ఎల్లవేళల కొనసాగుతుందని తెలిపారు., ఈ సహాయ సేవాలలో ఫౌండేషన్ సేవాప్రాతినిధులు కేతిరెడ్డి.గజేందర్ రెడ్డి, జెట్టి.మల్లేశం, కేశవేణి.భూమేష్, కామల్ల.ఎల్లేష్, బోల్లం.రాంసాగర్, అంతగిరి.అనిల్, రొండ్ల.మధుసూదన్ రెడ్డి, కొట్టేపెల్లి.చందు, నూనె.శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ పాషా, జనగం అంజి, దొంతుళ్ళ.ఎల్లవ్వ, దొంతుల్ల.వెంకటి, దొంతుల.శ్రీను, దొంతుల.కళ తదితరులు పాలుగోన్నారు.

# ప్రాణదానమే మహాదానం

## .. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా భారీ రక్తదాన శిబిరం

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి;
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని బ్లడ్ బ్యాంక్‌లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన రక్తదాతలు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 100 సార్లు రక్తదానం చేసిన ప్రముఖ రక్తదాత సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్ తన 103వ రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అలాగే మెగా బ్లడ్ డోనర్ కొడపత్రి శ్రావణ్ 56వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన, 45



కిలోల కంటే ఎక్కువ బరువు కలిగి ఆరోగ్యంగా ఉన్న ప్రతి యువతి, యువకుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాము ఇచ్చే రక్తం మరొకరికి ప్రాణదానంగా మారుతుందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. అన్ని దానాలు ఏదో ఒక రూపంలో డబ్బుతో ముడిపడి ఉంటాయని, కానీ రక్తదానం మాత్రం పూర్తిగా మంచి మనసుతో చేసే గొప్ప దానమని పేర్కొన్నారు.
కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) ప్రమోద్ కుమార్ పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానుపాటి శ్రీకాంత్, బెజ్జంకి నరేష్, పెరుక నీరజ్, బండి శ్రీకాంత్, బత్తిని అనిల్, కొడపత్రి శ్రావణ్, మణికంఠతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాతలు పాల్గొన్నారు. "రక్తదానం చేయండి... ప్రాణాలను కాపాడండి" అనే సందేశంతో శిబిరం విజయవంతంగా ముగిసింది.

# డాగ్ స్క్వాడ్ తో వివిధ షాపులను తనిఖీ చేసిన ఎస్సై శ్రీకాంత్

గంభీరావుపేట జూన్ 14 ( ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కేంద్రంలో డాగ్ స్క్వాడ్ తో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆదివారం రోజున పోలీస్ సిబ్బందితో కలిసి పలు పాన్ షాపులు మరియు కిరాణా షాపులో



విస్తృతంగా డాగ్ స్క్వాడ్ తో అన్ని షాపులు మరియు, కేజీ టు పీజీ, హోటల్ లు, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, మండల కేంద్రంలోని పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు గుర్తించడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ తో , మాదకద్రవ్యాలను అరికట్టడానికి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు వాడినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఎస్ శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ డాగ్స్ కు మత్తుపదార్థాల వాసన పసిగట్టి వాటిని సులభంగా గుర్తించే గుణం ఉంటుందని, ఈ కారణంగానే జాగిలాలను తనిఖీల్లో ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే వారితో పాటు, వినియోగించి వారిపై కూడా కేసులు నమోదు చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్సిబ్బందితోపాటు గంభీరావుపేట పోలీస్ సిబ్బంది పాలొన్నారు.

# ఎనిమిదవ డివిజన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే నిర్వహణ

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకోవాలి
- ఎనిమిదవ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సంఘాని వెంకటేష్

**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :**
ఖమ్మం రూరల్ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 8వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ – 1లో ఆదివారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ, అర్హులైన ఓటర్ల వివరాల నమోదు, మార్పులు–చేర్పులపై అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఓటరు నమోదు ప్రక్రియ కీలకమని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు ఉండేలా చూసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఎన్నికల డీపీ రవీందర్, జీపీఓ నాగేంద్రబాబు, 8వ డివిజన్ కౌన్సిలర్ శ్రీమతి సంఘాని సుశీలమ్మ, బీఎల్ఓలు జి. మణెమ్మ, కె. రమణ, 8వ డివిజన్ అధ్యక్షుడు కాలే చిన్ననాయుడు, మేరుగు రమేష్, ఎస్కే రషీద్, ప్రసాద్, దేగల వీరమ్మ, పిల్లిగుండ్ల వాసవి తదితరులు పాల్గొన్నారు.

### ఏదులాపురం 5వ వార్డులో
# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**
ఏదులాపురం మున్సిపాలిటీ 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ బానోత్ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కల్పించారు. శిబిరంలో ప్రజలకు ఉచితంగా రక్తపోటు (బీపీ), షుగర్ పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితిని





పరీక్షించించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషోర్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, శ్రీను, అలాగే వినయ్, పుల్లయ్య పాల్గొని శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. దేవి శ్రీ క్లినిక్, వరంగల్ క్రాస్ రోడ్ ఆధ్వర్యంలో డాక్టర్ దేవిశ్రీ, డాక్టర్ శ్యాంప్రసాద్ ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 5వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ బానోత్ నాగేంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం. ఆరోగ్యవంతమైన 5వ వార్డు నిర్మాణమే మా సంకల్పం" అని పేర్కొన్నారు.

### బారసాల వేడుకలో చిన్నారిని
# ఆశీర్వదించిన బానోత్ మనిషా మదన్ లాల్

**వైరా జూన్ 13 ప్రజాజ్యోతి**
వైరా మండల పరిధిలోని గౌండ్ల పాలెం గ్రామంలో బొల్లం అనిల్ కుమార్, వసంత దంపతుల కుమార్తె బారసాల వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో, బంధువులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణకుమారి, కామినేని శ్రీనివాసరావు, శ్రీదేవి,



పరుచూరి రామారావు, పాడిపండ్ల కృష్ణప్రియ, బొడ్డు రంగయ్య, వెంకటేశ్వరరావు, బొడ్డు నాగ ప్రతాప్, నల్లమల భద్రం, పుచ్చకాయల బాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి

**సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి)**
పట్టణంలోని 18 వ వార్డు లోగల బడే తిరుపతమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మానస రాము ఉన్నారు.



# కొలిక్కి వచ్చిన మత్స్యకారుల పంచాయతీ..!

- నేటి నుంచి చెరువుమాధారం చెరువులో చేపల వేట

**నేలకొండపల్లి, జూన్ 14 ప్రజాజ్యోతి :**
గత కొంత కాలంగా మత్స్యకారుల మధ్య నెలకొన్న పంచాయతీ ఎట్టకేలకు ముగిసింది. ఆదివారం చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సర్వ సభ్య సమావేశం ను నిర్వహించారు. చెరువులో చేపల వేట కు సంబంధించి సభ్యుల మధ్య అభిప్రాయబేధాలు ఉండటంతో కొంత కాలంగా వివాదం.జరుగుతుంది. ఆదివారం సమావేశంలో సభ్యుల మధ్య జరిగిన చర్చలలో కొలిక్కి వచ్చాయి. సభ్యులంతా ఏకగ్రీవం కు అమోదం తెలిపారు. చేపల వేట సాగించాలని తీర్మానించారు. సోమవారం నుంచి చేపల వేట సాగించాలని నిర్ణయించారు. రెండో రోజు సభ్యులకు ఇంటికే చేపల వాటాను పంపించాలని సభ్యులు కోరారు. మూడో రోజు గ్రామ ప్రజలకు రూ.100 చొప్పున



విక్రయించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సోసైటీ అధ్యక్షుడు ఖాసిం, ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి వెన్నబోయిన పృధ్వీ, డైరెక్టర్స్ బలరాం, శేషయ్య, యడవల్లి వెంకమ్మ, సభ్యులు మస్తాన్, ధీరావత్ బాలాజీ, యడవల్లి సైదులు, వెన్నబోయిన శ్రీనివాసరావు, తేజావత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్

**నేలకొండపల్లి, జూన్ 14 ప్రజా జ్యోతి:**
ప్రభుత్వ పాఠశాల లను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ను అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్య కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తుందన్నారు. మధ్యాహ్నం భోజనం తో పాటు, నాణ్యమైన విద్య ను అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమ బోధన ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ బడులను అనేక రూపాలలో అభివృద్ధి చేస్తుందని అన్నారు.



సోమవారం నుంచి పాఠశాలల ప్రారంభం సందర్భంగా బడిబాటలో భాగంగా పాఠశాలలో చేర్పించాలని కోరారు. గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ బడుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

### పనులలో రాజీ పడవద్దు
# నాణ్యత పాటించాలి: ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్14(ప్రజా జ్యోతి)**
ఇటీవల కృషి రోడ్ లో గల క్రిస్టియన్ భవన నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశారు. ఆదివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా కృషి రోడ్ లో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించి,అనంతరం ఆమె మాట్లాడుతూ పనుల వేగవంతం చేయాలని, క్వాలిటీ కచ్చితంగా ఉండాలి,పని విషయంలో రాజీ పడవద్దు అని అధికారులకు ఆదేశించారు. చేపట్టిన పనులు త్వరగా నిర్మాణం పూర్తయితే ప్రజలు సద్వినియోగం చేసుకుంటారు అని, పలు సూచనలు సలహాలు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనులు ఉన్నాయని,ప్రజలకు మరింత సేవలు చేసేందుకు ఇంకా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.





### ప్రజావాణికి అధికారులు
# సకాలంలో హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 14,(ప్రజా జ్యోతి)**
నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కావున సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# వ్యవసాయ క్షేత్రంలో ఒరిగిన విద్యుత్ స్తంభాలు

- పదేపదే ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది..?
- ట్రాన్స్‌ఫార్మర్‌కు ముప్పు.. రైతుల్లో ఆందోళన
- లైన్మెన్ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు





**టేకులపల్లి, జూన్ 14,ప్రజాజ్యోతి:**
టేకులపల్లి మండలంలోని సింగ్యతండ గ్రామలోని పరిధిలో వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేసిన సులానగర్ విద్యుత్ లైన్ స్తంభాలు ప్రమాదకరంగా ఒరిగిపోయి నెలలు గడుస్తున్నా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది స్పందించకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు కూలిపోతాయోనన్న భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ పొలాల మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలు ఒకదానిపై ఒకటి అనుకున్నట్టుగా వంగిపోవడంతో పాటు విద్యుత్ తీగలు కూడా అసురక్షిత స్థితిలో ఉన్నాయని రైతులు చెబుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత లైన్మెన్‌తో పాటు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కొన్ని స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్ వైపు ఒరిగి ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో బలమైన గాలులు, భారీ వర్షాలకు స్తంభాలు పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభాలు కూలిపోతే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లవచ్చని చెబుతున్నారు." ప్రమాదం జరగక ముందే స్పందించాలి " ప్రజల ప్రాణాలు, రైతుల ఆస్తులకు ముప్పుగా మారిన ఈ విద్యుత్ స్తంభాలను వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుని ప్రమాదాన్ని నివారించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఒరిగిన స్తంభాలను సరిచేసి రైతుల ఆందోళనను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?" అంటూ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై రైతులు ప్రశ్నిస్తున్నారు.

# పల్లెల్లో ఏరులై పారుతున్న గుడుంబా..!

- మూడు పూలు ఆరు కాయలుగా విస్తరిస్తున్న అక్రమ మద్యం వ్యాపారం
- ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం
- మంగళసూత్రాలు తాకట్టు పెట్టి మద్యం కోసం డబ్బులు సమకూర్చుకుంటున్న యువకులు
- కుటుంబాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు అస్తవ్యస్తం



**టేకులపల్లి, జూన్ 14,ప్రజాజ్యోతి:**
టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా వ్యాపారం రోజురోజుకూ విస్తరిస్తూ గ్రామీణ జీవనాన్ని సంక్షోభంలోకి నెడుతోంది. ఒకప్పుడు రహస్యంగా సాగిన అక్రమ మద్యం తయారీ, విక్రయాలు ప్రస్తుతం బహిరంగంగా జరుగుతుండటంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గుడుంబా ముఠాలు గ్రామాలను కేంద్రంగా చేసుకుని తమ కార్యకలాపాలను విస్తరిస్తుండగా, సంబంధిత శాఖల పర్యవేక్షణ లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అడ్డుకట్ట లేకుండా సాగుతున్న గుడుంబా విక్రయాలు**
మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు గుడుంబా విక్రయాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గ్రామాల శివార్లలో, జనావాసాలకు సమీపంలోనే అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కొందరు వ్యక్తులు దీనిని లాభదాయక వ్యాపారంగా మార్చుకొని యువతను వ్యసనాల బారిన పడేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వ్యసనానికి బానిసలవుతున్న యువత**
ఉపాధి కోసం శ్రమించాల్సిన యువకులు గుడుంబా మత్తుకు బానిసలై కుటుంబ బాధ్యతలను విస్మరిస్తున్న పరిస్థితి నెలకొంది. రోజువారీ కూలి ద్వారా సంపాదించిన డబ్బులను మద్యం కోసం ఖర్చు చేస్తూ కుటుంబాలను ఆర్థిక కష్టాల్లోకి నెట్టేస్తున్నారు. కొందరు అప్పులు చేస్తుండగా, మరికొందరు ఇంట్లోని వస్తువులను విక్రయించి వ్యసనాన్ని కొనసాగిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

**మంగళసూత్రాలు సైతం తాకట్టు..!**
గుడుంబా వ్యసనం కారణంగా కొన్ని కుటుంబాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. మద్యం కోసం డబ్బులు సమకూర్చుకునేందుకు భార్యల మంగళసూత్రాలు, బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయని మహిళలు వాపోతున్నారు. కుటుంబ పోషణ భారమంతా మహిళలపై పడుతుండగా, చిన్నారుల విద్య, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది.

**మహిళల కన్నీటి గాథ**
భర్తల మద్య వ్యసనం కారణంగా కుటుంబాల్లో తరచూ గొడవలు, వేధింపులు పెరుగుతున్నాయని మహిళలు చెబుతున్నారు. సంపాదనంతా మద్యం కోసం ఖర్చవుతుండటంతో కుటుంబ అవసరాలు తీర్చడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల మహిళలే కుటుంబానికి ఆధారంగా మారి పిల్లల పోషణ బాధ్యతలను భుజాన వేసుకుంటున్నారు.

**ఆరోగ్యాన్ని కబళిస్తున్న విషమద్యం**
నాణ్యత ప్రమాణాలు లేని గుడుంబా సేవించడం వల్ల కాలేయం, మూత్రపిండాలు, నరాల సంబంధిత వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తక్కువ ధరకు లభిస్తోందనే కారణంతో ప్రజలు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్న పరిస్థితి నెలకొంది.

**ఎక్సైజ్ శాఖపై ప్రశ్నలు**
అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలు, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు కేవలం అప్పుడప్పుడు దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాడుల అనంతరం కొద్దిరోజులు నిశ్శబ్దంగా ఉన్న గుడుంబా ముఠాలు తిరిగి యథావిధిగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

**రాజకీయ అండదండలున్నాయా ..?**
కొన్ని ప్రాంతాల్లో గుడుంబా వ్యాపారం నిర్భయంగా సాగుతుండటంతో దీనికి పలువురు ప్రభావశీలుల అండదండలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికార యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

**తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్**
గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా కుదేలు చేస్తున్న ఈ అక్రమ వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరుతున్నారు.

**ప్రజల మాట**
గుడుంబా మహమ్మారికి ఇప్పటికైనా అడ్డుకట్ట వేయకపోతే యువత భవిష్యత్తు చీకట్లో కలిసిపోతుంది. గ్రామాల అభివృద్ధి, కుటుంబాల సంక్షేమం కోసం అక్రమ మద్యం నిర్మూలన అత్యవసరం" అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### రజబలినగర్ విద్యార్థులకు
# నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ

- విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యం : ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 14 (ప్రజా జ్యోతి):**
అన్నపురెడ్డిపల్లి మండలం పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన ఆవాస ప్రాంతం రజబలినగర్ పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ నూతన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లను ఆదివారం అందజేశారు. ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 2025–26 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 11 మంది విద్యార్థులు విద్యనభ్యసించగా, ప్రస్తుతం 16 మంది విద్యార్థులు ఉన్నారని, భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక తరగతి గదిని, మధ్యాహ్న భోజన వంట ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మడకం మహేష్, మార్ని జోగా, పొడియం ఉంగా, పొడియం గంగా తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల హక్కుల రక్షణకై రాజీలేని పోరాటం

- తుడుందెబ్బ' రాష్ట్ర స్థాయి సమావేశంలో కీలక తీర్మానాలు
- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి
- జీవో నెం. 3, పెసా, 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
- రాష్ట్ర తుడుందెబ్బ అధ్యక్షులు గోడం గణేష్

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 14 (ప్రజా జ్యోతి): ఆదివాసీల రాజ్యాంగ బద్ధ మైన హక్కుల రక్షణ కోసం, వారి న్యాయమైన డిమాండ్ల సాధ నకై రాబోయే రోజుల్లో ఉద్య మాలను మరింత ఉధృతం చేస్తామని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తు డుందె బ్బ) రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. ఆదిలాబాద్ పట్టణం లోని కేసీబీ గార్డెన్‌లో ఆదివా సి హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి విస్తృత సమావే శం ఆదివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర తు డుందెబ్బ అధ్యక్షులు గోడం గ ణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీల మనుగడ, హక్కుల సాధనే ధ్యేయంగా పలు కీలక తీర్మా నాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

**8 ప్రధాన డిమాండ్లతో తీర్మా నాలు:**

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తక్షణమే తొలగించి, అసలైన ఆదివాసీలకు న్యా యం



చేయాలి. జీవో నెం. 3 పు నరుద్ధరించాలి. గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాల్లో స్థాని క ఆదివాసీలకే 100% అవకా శాలు కల్పించే జీవో నంబర్ 3 ను యథావిధిగా అమలు పర చాలి. ఆదివాసి నిరుద్యోగుల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్ర త్యేక డీఎస్సీ ని వెంటనే ప్రక టించాలి. 1/70 చట్టం రక్షణ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేత రుల భూ ఆక్రమణలను నిరో ధించే 1/70 చట్టాన్ని పక్కా గా, కఠినంగా అమలు చేయా లి. ఐదో షెడ్యూల్,

**పె సా అమలు:**

భారత రాజ్యాంగం ఆదివా సీ లకు కల్పించిన 5వ షెడ్యూల్ భూభాగాన్ని పూర్తిగా రక్షించా లి. గ్రామ సభలకు సర్వాధి కారాలు కల్పించే పెసా చట్టా న్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీ గా అమలు చేయాలి.

**పోడు భూములకు పట్టాలు:**

తరతరాలుగా అడవిని న మ్ముకుని సాగు చేసుకుంటు న్న ఆదివాసీలందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా పోడు భూ ములకు తక్షణమే హక్కు ప త్రాలు (పట్టాలు) పంపిణీ చే యాలి.

**కల్తీ విత్తనాల నివారణ:**

ఏజెన్సీ ఏరియాలో ఆదివాసి రైతులను నిలువునా ముంచు తున్న కల్తీ విత్తనాలు, నకిలీ పురుగుల మందుల విక్రయా లను అరికట్టి, బాధ్యులైన వ్యాపారులపై కఠిన చర్యలు తీ సుకోవాలి తదితర డిమాం డ్ల వారు ఏక గ్రీవంగా తీర్మా నం చేసి ఆమోదించారు. ఈ డిమాండ్ లపై ప్రభుత్వం స్పం దించకుంటే ఉద్యమం తప్ప దని హెచ్చరించారు. ఈ సంద ర్భంగా సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లా డుతూ ఆదివాసీల జల్, జంగ ల్, జమీన్ హక్కులను కాల రాసే ఏ శక్తినైనా అడ్డుకుంటా మని హెచ్చరించారు. పాలకు లు ఆదివాసీల పట్ల నిర్లక్ష్య వై ఖరిని వీడాలని, తుడుందెబ్బ డిమాండ్లపై ప్రభుత్వం తక్షణ మే సానుకూలంగా స్పందించా లని డిమాండ్ చేశారు. లేని ప క్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన గూడేలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేప డతామని స్పష్టం చేశారు.

**హాజరైన ముఖ్య నాయకులు:**

ఈ మహాసభలో తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉ పేందర్, జాతీయ ప్రధాన కా ర్య దర్శి రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉయక సుదర్శన్, ముఖ్య ఉ ద్యమ నాయకులు కుమార శ్యామ్ రావు, రాష్ట్ర ఉపాధ్య క్షులు వెట్టి మనోజ్, అర్కశే షారావు రాష్ట్ర కార్యదర్శి, గో డం రేణుక బాయి, ఉ యక ఇంద్రలతో పాటు రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లా ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు,ఆదివాసి ఉద్యమకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోళ్లలో రికార్డు సృష్టించిన ఆదిలాబాద్ జిల్లా

- రైతులకు రూ.270 కోట్లకు పైగా చెల్లింపులు
- కొనుగోలు కేంద్రాల సంఖ్య 16 నుంచి 26 కు పెంపు
- 73 వేల మెట్రిక్ టన్నుల జొన్న ల సేకరణ
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 14( ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో రైతు సం క్షేమానికి అత్యంత ప్రాధాన్య త నిస్తూ జొన్నల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, స మర్థవంతంగా నిర్వహించిన ఫలితంగా ఈ యా సంగి సీజ న్ లో జొన్నల కొనుగోళ్లు రికా ర్డు స్థాయికి చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆది వారం ఒక ప్రకటన లో తెలి పారు. రైతులు పండించిన జొన్నలకు



గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంట విక్రయంలో ఎలాంటి ఇబ్బం దులు ఎదురుకాకుండా ప్రభు త్వం ప్రత్యేక చర్యలు చేపట్టిం దన్నారు. గత యాసంగి సీజ న్ లో జిల్లాలో 16 కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఈ ఏడాది వాటి సంఖ్యను 26కు పెంచిన ట్లు తెలిపారు. దీంతో రైతులు తమ సమీప ప్రాంతాల్లోనే పం టను విక్రయించుకునే అవకా శం లభించిందన్నారు.గత యాసంగి-2025లో జిల్లాలోని 16 కొనుగోలు కేంద్రాల ద్వారా 56,017 మెట్రిక్ టన్నుల జొన్నలను సేకరించగా, యాసం గి-2026లో 26 కొనుగోలు కేం ద్రాల ద్వారా 73,094 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే గత ఏడాది 56,017 మెట్రిక్ టన్నుల జొన్నలను రవాణా చేయగా, ఈ ఏడాది ఇప్పటికే 67,222 మెట్రిక్ టన్నుల జొన్నలను రవాణా చేసి నట్లు తెలిపారు. జొన్నల కొను గోళ్ల కోసం గత ఏడాది రూ.1 88.83 కోట్లను రైతులకు చె ల్లించగా, ఈ ఏడాది రైతులకు రూ.270.37 కోట్ల మేర చెల్లిం పులు చేసినట్లు వెల్లడించారు. రైతులకు సకాలంలో చెల్లింపు లు జరిగేలా జిల్లా యంత్రాం గం ప్రత్యేక చర్యలు చేపట్టిం దని, రైతుల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని క లెక్టర్ స్పష్టం చేశారు.జొన్నల కొనుగోలు ప్రక్రియను విజయ వంతంగా నిర్వహించడంలో సహకరించిన వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల శాఖల అధికారు లు, కొనుగోలు కేంద్రాల నిర్వా లోహకులు, రైతు సంఘాలు, రైతులకు ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## మక్తగూడలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు

### మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు

కొత్తూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి): మక్తగూడలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్



బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పెద్దగుట్ట తండా,పలు వీధులలో సుమారు 150 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ నిధులతో గ్రామంలోని అన్ని వీధులలో నూతన టెక్నాలజీతో రూపొందిన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు.రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోకుల రాజు,దయ్యాల శ్రీను,కే శ్రీనివాస్,ఎం చందర్ నాయక్,జి కిష్టయ్య,బుచ్చయ్య,అంజయ్య, పర్వతాలు,తదితరులు పాల్గొన్నారు.

## ఒమన్ తీరంలో మరో నౌకకు ప్రమాదం

గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న మరో నౌక ప్రమాదానికి గురైంది. భారత్ జెండాతో ప్రయాణిస్తున్న విరాట్ వన్ అనే నౌక ఒమన్ తీరానికి సమీపంలో ప్రమాదానికి గురైందని ఒమన్‌లోని భారత ఎంబసీ ఎక్స్‌లో పోస్టు చేసింది. నౌకలో 14 మంది భారతీయ సిబ్బంది ఉన్నట్లు తెలిపింది. ఒమన్ సాయంతో నౌకలోని సిబ్బందిని రక్షించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించింది. ఒమన్ తీరానికి దాదాపు 80 నాటికల్ మైళ్ల దూరంలో నౌక ప్రమాదానికి గురైనట్లు అమెరికా నౌకాదళానికి తొలుత సమాచారం అందినట్లు తెలిసింది. వెంటనే అమెరికా నేవీకి చెందిన పీ-8 సముద్ర గస్తీ విమానం ఘటనా స్థలానికి చేరుకుని, మునిగిపోతున్న నౌక సమీపంలో ఒక లైఫ్ రాఫ్ట్‌ను జారవిడిచింది. నౌకలోని సిబ్బంది లైఫ్ రాఫ్ట్‌లోకి సురక్షితంగా చేరుకున్నట్లు సమాచారం. గత వారం ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న నౌకలపై అమెరికా దాడులు చేసింది. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందారు. ఈ క్రమంలోనే మరో ప్రమాదం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు, ఈ ఘటనపై మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా స్పందించింది. విరాట్ 1 అనే వాణిజ్య నౌకలో ఇంజిన్ వైఫల్యం కారణంగా సమస్య తలెత్తినట్లు పేర్కొంది. అందులోని భారతీయ సిబ్బందిని సురక్షితంగా లైఫ్ రాఫ్ట్‌లోకి మారినట్లు తెలిపింది. అందులో భారత్‌కు చెందిన 14 మంది సిబ్బంది ఉన్నారని వెల్లడించింది. ఒమన్ అధికారుల సమన్వయంతో, సమీపంలోని నౌకల ద్వారా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంది.ఇదిలా ఉండగా, ఒమన్ తీర ప్రాంతానికి సమీపంలో ఉన్న ఓ చమురు ట్యాంకర్‌లో విధులు నిర్వహిస్తున్న భారతీయ నావికుడు అనారోగ్యంతో మృతి చెందాడు. అయితే, సకాలంలో వైద్య సాయం అందకపోవడమే వల్లే ఆయన మృతిచెందినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్‌యూఐ) ఆరోపించింది.

## నేటి నుంచే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్

సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలు చేస్తారు. మొత్తం 33 జిల్లాల్లో 39 చోట్ల కేంద్రీకృత కిచెన్ల నిర్మాణానికి రూ. 299.90 కోట్లు ఖర్చు అవుతుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది. అందులో ఇప్పటికే ఉన్న ఏడు కిచెన్లను ఉన్నతీకరిస్తారు. మిగిలినవి నూతనంగా నిర్మాణం చేపట్టనున్నారు. ఒక్కో కిచెన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 70 శాతం భరిస్తుంది. మిగిలిన 30 శాతం మొత్తాన్ని ఆయా స్వచ్ఛంద సంస్థలు ఖర్చు భరించనున్నాయి. కిచెన్ల నిర్మాణ బాధ్యతలను తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ, మౌలిక అభివృద్ధి సంస్థ పర్యవేక్షిస్తుంది. ఇప్పటికే టెండర్లు కూడా ఖరారయ్యాయి. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని హరే కృష్ణ మూమెంట్ ఛారిటబుల్ ట్రస్ట్, మన్నా ట్రస్ట్‌లు మొత్తం 8 జిల్లాల్లో అమలు చేయనున్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల్లోని 107 స్కూల్స్‌లో చదివే 26,294 మంది స్టూడెంట్స్‌కు ఈ పథకం అందుతుంది. ఈ 2 జిల్లాల్లో 12 కాలేజీల్లో 4,132 మందికి కూడా లభిస్తుంది. నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని 1,162 స్కూల్స్‌లో 1,03,891 మంది స్టూడెంట్స్ ప్రయోజనం పొందుతారు. నారాయణపేట, వికారాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 10,293 మందికి కూడా బ్రేక్‌ఫాస్ట్ అందుతుంది.ప్రస్తుతం తెలంగాణలో పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఇక నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీలకూ విస్తరించనున్నారు. ఇంటర్ విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది. దీన్ని కూడా సోమవారం నుంచే 33 కాలేజీల్లో మొదలుపెడతారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 430 ప్రభుత్వ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో సుమారు 1.70 లక్షల మంది విద్యను అభ్యసిస్తున్నారు.

## సింగరేణి బొగ్గు గనుల అభివృద్దే లక్ష్యం

### కార్మికుల సంక్షేమమే ప్రథమ లక్ష్యం

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గని సందర్శన

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి బొగ్గు గనుల అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఆయన తన రెండు రోజుల మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం నాడు శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిని స్వయంగా సందర్శించారు. ఆయనతో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ తదితరులు ఈ కీలక పర్యటనలో పాల్గొన్నారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయి పరస్పర సమన్వయంతో సంస్థను మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్లే దిశగా దృఢమైన అడుగులు వేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా పత్రికా ముఖంగా వెల్లడించారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిలోకి నేరుగా దిగిన మంత్రుల బృందం అక్కడ జరుగుతున్న బొగ్గు వెలికితీత పనులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించింది. గనిలో ప్రస్తుతం పాటిస్తున్న రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత ప్రమాణాలు, ఉత్పత్తి తీరు, కార్మికుల ఉత్పాదకత, రవాణా వ్యవస్థ తదితర కీలక అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రేడ్ 10, గ్రేడ్ 11 బొగ్గు నిల్వ ఉన్న ప్రదేశాలను వీక్షించి దానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ విస్తృత పర్యటనలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, స్థానిక శాసనసభ్యుడు కె. ప్రేంసాగర్ రావు, ఎమ్మెల్సీ దండే విఠల్, సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్లు, ఇతర ముఖ్య ఉన్నతాధికారులు పాలుపంచుకున్నారు. పర్యటన అనంతరం అధికారులతో, స్థానిక కార్మికులతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి కార్మికుల కఠిన శ్రమను మనసారా కొనియాడారు. కార్మికులు అహర్నిశలు తమ శ్రమను, చెమటను ధారపోసి బొగ్గును ఉత్పత్తి చేస్తూ యావత్ దేశానికే వెలుగులు పంచుతున్నారని ప్రశంసించారు. అటువంటి గొప్ప కార్మికుల ఆత్మగౌరవాన్ని అన్ని విధాలా కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా ఆయన బలంగా పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన అతిపెద్ద ప్రభుత్వ రంగ ఆస్తి అని, ఇందులో ప్రతి పనీ అత్యంత పారదర్శకంగా సాగుతుందని స్పష్టం చేశారు. ఈ వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టి కొంతమంది పదే పదే అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. సంస్థ సర్వతోముఖాభివృద్ధికి కార్మికులు, అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి వారికి భరోసా ఇచ్చారు. వారికి మరింత మెరుగైన వైద్య సేవలు త్వరితగతిన అందించేందుకు కార్పొరేట్ స్థాయి అధునాతన వైద్య పరికరాలను, నూతన వైద్య విధానాలను సింగరేణి ఆసుపత్రుల్లో అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. విద్యా రంగాన్ని సమూలంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా జిల్లాలో ప్రతిష్టాత్మక 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను' నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు సగర్వంగా ప్రకటించారు. ప్రస్తుతమున్న ప్రభుత్వ పాఠశాలలను సైతం మెరుగైన సకల సౌకర్యాలతో ఆధునీకరిస్తామని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచే సాధారణ ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ముఖ్యంగా సింగరేణి కార్మికుల పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అవసరమైన అన్ని సత్వర చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భద్రత కల్పించే సదుద్దేశంతో ప్రభుత్వం ఇప్పటికే అత్యంత కీలక నిర్ణయాలు తీసుకుందని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ఇందులో ప్రధాన భాగంగా సింగరేణి కార్మికులకు ఏకంగా ఒక కోటి 25 లక్షల రూపాయల భారీ ప్రమాద బీమాను పూర్తిస్థాయిలో వర్తింపజేస్తున్నట్లు సంతోషంగా ప్రకటించారు. కార్మికుల పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్న బలమైన సంకల్పంతో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) లాంటి జాతీయ స్థాయి పరీక్షలకు, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి ప్రభుత్వం తరఫున అవసరమైన పూర్తి ఆర్థిక సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. అంతిమంగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు పూర్తి సహకారం అందిస్తూ ప్రభుత్వంతో అడుగులు కలపాలని ఆయన హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

## సిఎం రేవంత్‌ది వెన్నుపోటు రాజకీయం

- మహిళలను కోటీశ్వరులను చేస్తానన్నారు
- కనీసం లక్షాధికారులనైనా చేయగలవా?
- ఒక్కో ఆడబిడ్డకు సర్కార్ రూ.లక్షన్నర బాకీ..
- బాకీ ఇస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా
- అక్రమాలు బయటపెట్టిందనే మీనాక్షిపై పగ..
- బట్లర్ ఇంగ్లిష్ సీఎంకు హిట్లర్ ఆదర్శమా?
- 'సర్'పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కనీసం లక్షాధికారులనైనా చేయాలని, ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో ఆడబిడ్డకు బాకీ పడ్డ రూ.లక్షన్నర ఇస్తే రాజకీయాల నుంచి



తప్పుకొంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. 'వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.4వేల పింఛన్, అత్తకు 4వేలు, కోడలికి రూ.2,500 ఇస్తానని ధోఖా చేశారు. కోటి మంది ఆడబిడ్డలకు రెండున్నరేండ్ల కాలానికి బాకీ పడ్డ రూ.75వేలు, మిగిలిన రెండున్నరేండ్లలో రూ.75 వేలు మొత్తం రూ.1.50లక్షలు ఇవ్వు.. నిరుద్యోగ భృతి కింద 40లక్షల మంది యువతకు రూ.4వేల చొప్పున ఇవ్వు.. నువ్వు కోరుకున్నట్టు రాజీనామాకు రెడీగా ఉన్నా' అని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి మోచేతికి బెల్లంపెట్టి ఆరు గ్యారెంటీలంటూ అరచేతిలో వైకుంఠం చూపి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 30నెలల్లో హైదరాబాద్‌లో ఒక్క ఇటుక కూడా పేర్చలేదు, ఇల్లు కట్టలేదు, కానీ వేల ఇండ్లు హైడ్రా పేరిట నేలమట్టం చేశారని విరుచుకుపడ్డారు. అన్నం ఉడికిందా లేదో చెప్పేందుకు ఒక్క మెతుకు చూస్తే చాలు.. ఆ ఒక్క ఉదాహరణతో రేవంత్‌రెడ్డి ఎవరి మనిషో చెప్పొచ్చని దెప్పిపొడిచారు. ఓట్ల కోసం తనకు ఓటేసిన తెలంగాణ ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి.. చివరకు సొంత పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షీనటరాజన్‌కు కూడా వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ మొదటిసారి గెలిచిన తర్వాత 24గంటల కరెంట్ ఇచ్చామని.. మళ్లీ గెలువగానే 24గంటలు నీళ్లిస్తాం అని ప్రకటించారు. 3.23 లక్షలున్న ఐటీ ఉద్యోగాలను 10లక్షలకు పెంచిన ఘనత బీఆర్ఎస్ సర్కార్‌కే దక్కిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఐటీ రంగం ఆగమయ్యే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు. 'రేవంత్ ఇచ్చిన హామీలను హైదరాబాద్‌వాళ్లు నమ్మలేదు. కానీ పల్లెటూరివాళ్లు ఆశలకు పోయి అరిగోసపడుతున్నారు' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఖైరతాబాద్ వాళ్లు దానంకు ఓటేస్తే నాకేస్తడని తెలిసే కేసీఆర్‌ను చూసి ఓటేసి గెలిపించారు తప్పితే ఆయనకు ఓటేయలేదు.. అనుకున్నట్టే ఓట్లేసినోళ్లను మోసం చేసిండు..' అంటూ విమర్శలు గుప్పించారు. ఏదేమైనా ఖైరతాబాద్‌లో 2014, 2018లో గులాబీ పార్టీ గెలిచిందని, 2028లో మళ్లీ గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఖైరతాబాద్ ఉపఎన్నిక వచ్చే అవకాశమున్నదని చెప్పారు. ద్రోహం చేసిన వారికి బుద్ధి చెప్పి అభివృద్ధి పనులు చేసిన బీఆర్ఎస్‌కు పట్టం కడుతారనే విశ్వాసమున్నదని స్పష్టంచేశారు.తనకు ఓటేసిన ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి.. చివరకు సొంత పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షీనటరాజన్ ఎంపీ పదవికి ఎసరుపెట్టారని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రేవంత్‌రెడ్డి తెలంగాణలో భూములు, కాంట్రాక్టుల పేరిట తెలంగాణను కొల్లగొడుతున్నడని అధిష్ఠానానికి చెప్పినందుకే ఆమెపై పగ సాధించిండు.. నిజాయితీ కలిగిన నేతగా, రాహుల్ దూతగా పేరున్న మీనాక్షిపై కేసు ఉన్నదని బీజేపీకి ఉప్పందించిండు.. చివరకు వెన్నుపోటు పొడిచి కక్ష తీర్చుకున్నడు' అంటూ సంచలన ఆరోపణలు చేశారు.పాలకులెవరైనా గాంధీజీనో, అంబేద్కర్‌నో, ఇంతకుముందు సీఎంలుగా వ్యవహరించిన ఎన్టీఆర్‌నో, కేసీఆర్‌నో స్ఫూర్తిగా తీసుకుంటరు.. మన బట్లర్ ఇంగ్లిష్ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నరు.. ఆయన మాట్లాడిన మాటలు సిగ్గుచేటు' అని కేటీఆర్ దుయ్యబట్టారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధంలో మాదిరిగా డిమాలిష్ చేస్తాననడం దుర్మార్గమని మండిపడ్డారు. పాలకులెవరైనా ఇది కడుతా.. అది కడుతా అంటరు.. రేవంత్ మాత్రం కూలగొడ్తా.. పడగొడ్తాననడం దురదృష్టకరమని నిప్పులుచెరిగారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సర్' ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాదిరిగా మళ్లీ కాంగ్రెస్, బీజేపీ కుట్రలకు పాల్పడే అవకాశం ఉన్నదని చెప్పారు. ఏమాత్రం అలసత్వం చేసినా తెలంగాణలోనూ ఇలాంటి కుట్రలు జరిగే ప్రమాదమున్నదని హెచ్చరించారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదును చురుగ్గా చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు.

## ఏఐ ఒక రంగానికే మాత్రమే పరిమితం కాదు

### అన్నింటిలోనూ ఏఐ విస్తరించబోతోంది

### మానవ జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది

### ఏఐ ఎప్పటికీ వైద్యుడికి ప్రత్యామ్నాయం కాదు

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

ఏఐ) ఏదో ఒక రంగానికే మాత్రమే పరిమితం కాలేదు. అన్నింటిలోనూ విస్తరించి మానవ జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కేవలం వ్యాధి నిర్ధారణ దశకే పరిమితం కాకుండా.. రాబోయే ముప్పును ముందే అంచనా వేసే స్థాయికి వైద్యరంగాన్ని చేర్చింది. ప్రతి రోగికి ప్రత్యేక వ్యక్తిగత వైద్య సంరక్షణను అందించే సాధనంగా మారింది. అయినప్పటికీ ఏఐ ఎప్పటికీ వైద్యుడికి ప్రత్యామ్నాయం కాలేదు. సాంకేతికతకు మానవీయ విలువల్ని జోడించినప్పుడే సమాజానికి మేలు జరుగుతుంది" అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీలోని తన బ్రాంచిలో నిర్వహించిన 'ఏఐ ఇన్ హెల్త్ కేర్ 2.0 అంతర్జాతీయ వైద్య విజ్ఞాన సదస్సు'ను శనివారం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలకు ఊతమిచ్చేలా, ఆవిష్కర్తలను ప్రోత్సహించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన 'ఎకో సిస్టం'ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. హెల్త్‌కేర్ ఇన్నోవేషన్స్ కేంద్రంగా హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలపాలన్నదే తమ లక్ష్యమన్నారు. పరిశోధనలకు ఊతమిచ్చేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత డేటా ఎక్స్ఛేంజ్‌ను ప్రారంభించామని ఆయన తెలిపారు. యశోద ఆస్పత్రుల



మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ జి.ఎస్. రావు మాట్లాడుతూ.. ఆరోగ్యరంగంలో ఏఐ వినియోగం వైద్యసేవల నాణ్యత, వేగం, ఖచ్చితత్వాన్ని గణనీయంగా మెరుగుపరుస్తోందన్నారు. రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ చినబాబు సుంకవల్లి మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు కేవలం ఒక సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాదని, అది ఆరోగ్యరంగ భవిష్యత్తును పునర్నిర్వచిస్తున్న పరివర్తనాత్మక శక్తి అని పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967